THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 248 | హైదరాబాదు మంగళవారం 21 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

నగరంలో భారీ వర్షాలు

ఇల్లుకూలి వొక వృద్ధ స్త్రీ మృతి

హైదరాబాదు, సెప్టెం 20: గతరాత్రి నుండి నగరంలో భారీ వర్షాలు కురిసి నగర జీవితం చాలావరకు స్తంభించింది. శాలీబండా ప్రాంతంలో ఒక పాత ఇల్లు కూలి ఒక ముసలావిడ చనిపోయింది.

ఆగకుండా వర్షం పడుతూనే వున్నందువల్ల స్కూళ్ళల్లో చాలా బాటిని మూసివేయవలసివచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు చాలా తక్కువ మంది పనికి హాజరయినారు. ఈభారీ వర్షాలవల్ల నగరంలో పల్లపు ప్రాంతాలలోవున్న ఇళ్ళలో నీరు వరదలపాలైనాయి.

న్యూయార్కుకు పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ప్రయాణం

రావల్పిండి, సెప్టెంబరు 20

ఇండియా-పాకిస్తాను పోరటాన్ని విరమించవలసినదిగా భద్రతా మండలి ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని పాకిస్తాను ప్రభుత్వ అభిప్రాయాన్ని భద్రతా మండలికి నివేదించుటకయి పాక్ విదేశాంగ మంత్రి జెడ్. ఎ. భుట్టోను పాక్ మంత్రి వర్గం న్యూయార్కుకు పంపుతున్నది.

చైనా దురాక్రమణకే తలపడితే సర్వశక్తులతో ఎదుర్కొంటాం

సిక్కిం లఢక్ సరిహద్దులలో కాల్పుల మొదలు పెట్టడంపై ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 20

కమ్యూనిస్టు చైనా తనంత తానుగా అల్టిమేటం వ్యవధిని పొడిగించి ఆ వ్యవధి దాటకుండానే సిక్కిం, లఢక్‌లలో భారత గస్తీ కేంద్రాల మీదికి కాల్పులు ప్రారంభించిందని ఈసాయంత్రం పార్లమెంటులో ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు.

చైనా దురాక్రమణ జరపడానికే కృతనిశ్చయమై ఉన్నట్లయితే మనకున్న సర్వశక్తులనూ సర్వావకాశాలనూ వినియోగించి ఆత్మరక్షణ చేసుకొని తీరుతామని ప్రధాని ప్రకటించగా హర్షధ్వనులు మిన్నంటాయి. అల్టిమేటం గడువు పొడిగిస్తూ పంపిన చైనాపత్రానికి ఈవేళ తర్వాత జవాబు పంపిస్తామన్నాడు.

చైనా పంపిన రెండవ పత్రాన్ని నేడు ప్రధాని శ్రీ శాస్త్రి పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

ఇటువంటి స్వల్పాంశాలు (గొర్రెలు అపహరణ, మనుషుల అపహరణవంటివికూడా చైనా అధీనంలో ఉన్నాయి)- శాంతియుతవిధాన లద్వారా పరిష్కరించుకొనేందుకు భారతదేశం ఇప్పటికీ-ఎప్పటికీ సిద్ధమేనని శ్రీ శాస్త్రి ప్రకటించారు. అయినా కమనాటమేరకే శాంతి నిలువక వ్యవధిదాటకమునుపే చైనా మన గస్తీ కేంద్రాలమీద కాల్పులు ప్రారంభించడంవల్ల చైనాకు దురాక్రమణోద్దేశం ఉన్నట్లే స్పష్టపడుతున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనా నటన: లోగుట్టు

చైనా తన పత్రాల్లో వాడిన పరుష భాషను గురించి శ్రీ శాస్త్రి విచారం వ్యక్తపరిచారు.

చైనాకు చావలసినవరి లోటుపాట్లు సవరణకాదు, నిజమైన లోటుపాట్లయినా, అదే కల్పించి చెబుతున్న లోటుపాట్లయినా వేటినీ పరిష్కరించుకొనే తత్వం చైనాకులేదు. దానికి చావలసినదెల్ల వరో ఒకసారుచూపి మళ్ళీ తన దురాక్రమణను ప్రారంభించడమేనని శ్రీ శాస్త్రి ప్రకటించారు. ఈసారి తన పరికొత్త మిత్రవాణ్యం పాకిస్తాన్‌తో కుట్రపన్ని రంగంలోకి దిగుతున్నది. అంతే తేడా అని శ్రీ శాస్త్రి అన్నారు. ఆసియారాజ్యాధిపత్యం భారతదేశం వలలో వేసుకోవాలని చూస్తున్నదనీ అందువల్ల తాను ఆసియా దేశాలను ఉద్ధరించడానికి పూనుకుంటున్నానన్నట్లు చైనా నటిస్తున్నది. అసలు లోగుట్టు ఆసియాలో పైచేయిగా ఉండగల స్థానాన్ని తాను సంపాదించుకోడమే. తాని ఆసియాలో ఆత్మగౌరవంగల ఏదేశమూ తలలోగుట్టు గ్రహించకుండా ఎలా సాధ్యమౌతుంది అని శ్రీ శాస్త్రి పార్లమెంటులో వివరించారు.

ఈ స్వల్ప విషయాలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకొనవచ్చున్న మన ప్రతిపాదన ఉండనే ఉన్నదని చైనా ఒకవైపు తన అల్టిమేటం వ్యవధిని పొడిగించానంటూనే లఢక్ సిక్కిం సరిహద్దులలో మన దాకీలపై కాల్పులప్రారంభించినదని, చైనా ఒకవేళ దురాక్రమణకే పూనుకుంటే మన పూర్తి శక్తులతో మనను మనం రక్షించుకొనగలమని ప్రధాని స్పష్టంచేశారు. చైనా పంపిన రెండవ పత్రానికి సమాధానాన్ని పంపుతామన్నారు.

భద్రతామండలి తీర్మానం పూర్తి పాఠం ఇప్పుడే అందినదని దానిని క్షుణ్ణంగా పరిశీలించినమీద లోకసభలో ప్రకటన చేస్తామని చెప్పారు.

లోకసభలో వాచ్‌పాయ్ లఢక్ సిక్కిం సరిహద్దులలో చైనీయులు జరుపుతున్న కాల్పులకు ప్రతిగా కాల్పుల జరుపుమని మన బలాలకు ఉత్తర్వు ఇవ్వడం జరిగిందా అని ప్రశ్నించాడు. దానిపై ప్రధాని "మనం పోరాడుతాం చైనాదురాక్రమణను ఎదిరిస్తాం" అని చెప్పారు.

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా టిబెట్‌లో చైనా విషసర్పాన్ని చంపడంద్వారా భారతదేశం ప్రతీకారాన్ని తీసుకొనగలదా? అని ప్రశ్నించారు. దీనికి ప్రధాని సమాధానమివ్వలేదు.

అమెరికా ఏమీచెయ్యలేక పోతున్నదట

పాకిస్తాన్ తానిచ్చిన ఆయుధాల్ని వాడి తన హామీని వమ్ముచేస్తున్నందుకు నిస్సహాయ స్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

తాము పాకిస్తాన్‌కు సప్లయి చేసిన ఆయుధాల్ని పాకిస్తాన్ భారత దేశం మీద ప్రయోగించడని తాము ఇచ్చిన హామీల విషయములో ప్రస్తుత పరిస్థితిలో ఏమీచేయలేక పోతున్నట్లు అమెరికా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

నేడు లోకసభలో కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగు ఈ అంశాన్ని వెల్లడించారు.

అమెరికా రక్షణ మంత్రి రాబర్టు మెక్నామరా ఒక ప్రకటనచేస్తూ పాకిస్తాన్‌కు అమెరికాఆయుధాలు సప్లయి చేసినప్పటికీ భారతప్రభుత్వ సేనా బలం పాకిస్తాన్‌కన్న మూడు నాల్గు రెట్లు అధికమని తెలిపిన అంశాన్ని శ్రీ హోంబారువా నేడు లోకసభలో విదేశాంగ శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. దీన్నిబట్టి అమెరికా ఆయుధాల్ని పాకిస్తాన్ వాడుతున్నందుకు భారతదేశం తెలియజేసిన ఆక్షేపణకు అమెరికా అమోదంలేదని తెలుస్తున్నదని శ్రీ బారువా అన్నారు. మరి భారత ప్రభుత్వం ఏమనుకుంటున్నదని అయన ప్రశ్నించాడు.

శ్రీ బారువా వెల్లడించిన వాస్తవాలతో తాను ఏకీభవించడం లేదని విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగు అన్నారు.

అమెరికా ఆయుధాల్ని పాకిస్తాన్ వాడుతున్నట్లు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందనీ మనసేనా బలంతో పాకిస్తాన్ బలంకన్న రెండు రెట్లు అధికమా అన్నప్రశ్నే దీనికిసంబంధించినది కాదనీ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగు వివరించారు.

తామిచ్చే ఆయుధాల్ని పాకిస్తాన్ భారతదేశంమీద ప్రయోగించదని మొదట అమెరికా హామీ ఇచ్చినప్పుడు భారత ప్రభుత్వం నమ్మనట్లేనా అని శ్రీ కపూర్ సింగు ప్రశ్నించగా నమ్మకపోవడానికి హేతువు లేమీలేవని శ్రీ దినేశ్ సింగు అన్నారు. ప్రపంచమంతా పాకిస్తాన్ అమెరికా ఆయుధాల్ని వాడుతున్నట్లు గుర్తించింది. పాకిస్తాన్ ఆమాటను కాదనడములేదు అని శ్రీ దినేశ్ సింగు మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు

అమెరికా ఆయుధాల్ని ఉభయ దేశాలూ వాడుతున్నాయని కొన్ని అమెరికా పత్రికలు. కొందరు అమెరికా అధికారులు అంటున్నారు కదా; మన మేమీ వాడనేలేదని అమెరికాకు ఖచ్చితపరిచారా అని శ్రీ భగవన్‌జా ఆజాద్ ప్రశ్నించారు. ఆ విషయమై మనకేమీ వ్రాతపూర్వకంగా రాలేదనీ పాకిస్తాన్ మీద మనం అమెరికా ఆయుధాలు వాడలేదని తెలిపే ఉన్నామనీ సర్దార్ స్వర్ణసింగు అన్నారు.

దుమ్ఛెలే, నాథులా ప్రాంతాలలో చైనీస్ దళాల కవ్వింపుకాల్పులు

సిక్కిం-టిబెట్ సరిహద్దు పొడుగునా చైనాదళాల కేంద్రీకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 20

నేటి ఉదయం చైనాదళాలు తొంగాలా, దుమ్ఛెలే ప్రాంతాలలో కాల్పులు జరిపి భారతీయ సైనికులను కవ్వించాయి. అలాగే గతరాత్రి నాథులా, సిక్కిం సరిహద్దుపై చైనా తాను బెదిరిస్తూ ఇచ్చిన 5రోజుల అల్టిమేటమ్‌తోపాటు కాల్పులను కూడా ప్రారంభించింది.

చెదురు మదురుగా కాల్పులు జరపడంతోపాటు చైనీస్‌దళాలు భారత సైనికులను రెచ్చగొట్టడానికి కవ్వింపుచర్యలు సాగిస్తున్నాయి. అయినా భారతదళాలు కాల్పుకుజవాబు ఇవ్వలేదుఉద్రిక్త పరిస్థితిలో పెకింగ్ రేడియో భారత దళాలు చైనా భూభాగంలోకి చొచ్చుకవచ్చాయని ప్రకటించిన వార్త కేవలం నిరాధారమని మన ప్రభుత్వ ప్రతినిధి ఖండించాడు.

సిక్కిం సరిహద్దుకు సమీపంగావున్న అన్ని కనుమలలోకి చైనీస్ దళాలు మరీ దగ్గరగా చేరుకున్నాయి. కొన్ని చోట్ల వీళ్ళు గోతులు ప్రవుకున్న సూచనలు కూడా కనిపించాయి.

దౌలతుబేగ్ ఓల్డీ

హిమాలయ పర్వత ప్రాంతంలో 14వేల అడుగుల ఎత్తులోవున్న భారతీయ తనఖీ స్థావరం నాథులానుండి పరిశీలిస్తే చైనీస్ దళాలు కిందుగా చుంబీ లోయలోకి ప్రవేశించినట్టు స్పష్టంగా కనపడింది.

ఈ లోయలోనే కొన్నిచోట్ల 200 గజాల దూరంలో చైనీస్ సైనికులు ఖాకీదుస్తులలో తిరుగుతూ కనపడినారు. కొందరు విశ్రాంతి తీసుకొంటుండగా మరికొందరు దగ్గరలోనే ఎత్తయిన శిఖరాలపైకి ఎక్కడానికి ప్రయత్నిస్తున్నారు.

ఇక్కడి శిఖరం దగ్గర జవాహర్ లాల్ నెహ్రూ సందర్శించినపుడు నెలకొల్పిన స్మారకం ఒకటి వుంది. ఈ స్మారకానికి 60గజాల దూరములో చైనీస్ సైనికులు కొన్ని ఏర్పాట్లు చేయడంలో నిమగ్నులైనట్టు కనపడినారు.

ప్రస్తుతం సిక్కిం-టిబెట్ సరిహద్దు రేఖ పొడవునా మన బలాలు చైనీస్ డివిజన్‌లకు ముఖాముఖిగా నిలుచున్నాయి. ఈప్రాంతములో భారతీయ దళాల జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మన దళాల చిత్తస్థయిర్యం చెక్కుచెదరకుండా వున్నదని పలాంటి తీవ్ర పరిణామాలకైనా మనదళాలు సంసిద్ధముగా వున్నాయనీ అన్నారు.

లఢక్‌లోని దౌలత్‌బేగ్ ఓల్డీ ప్రాంతములోనే కాకుండా చుశుల్ కి సైరుకి దిశలో 40మైళ్ళ దూరానవున్న హాట్సుస్ప్రింగ్ ప్రాంతములోకూడా 50మంది చైనీయులు గుర్రాలపై వచ్చి తిష్టవేశారు. దౌలత్‌బేగ్ వాయవ్యదిశలో 24మైళ్ళ దూరంలో వున్న ఫోక్‌ఛర్ ప్రాంతములోకి కూడా చైనీస్ బలాలు ప్రవేశించాయి.

ఆగ్రప్రాంత విమాన స్థావరాల తనిఖీ

న్యూఢిల్లీ, సెప్టెం 20

భారత విమానదళ అధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ నేడు ఆగ్రా ప్రాంతాలలోగల విమానదళ కేంద్రాల తనిఖీ చేశారు.

ఢిల్లీనుండి బయలుదేరి వీరుహల్వారా లుధియానా అమృతసర్‌లకు వెళ్ళారు. సెప్టెంబర్ మొదటి తేదీ నుండి శత్రుస్థావరాలపై విమానదాడుల నిర్వహిస్తున్న వైమానిక నిఘాదిని అధికారులను కలిశారు. శత్రుబలాలపై సమర్థంగా దెబ్బతీస్తున్నందుకు వీళ్ళను అభినందించారు.

భారత-ఇరాన్‌ల మధ్య విమాన సర్వీసు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

భారత్-ఈరాన్ దేశాలమధ్య విమాన సర్వీసులు నేటినుండి ప్రారంభమైనాయి. ఈ విమానం సర్వీసులకు సంబంధించిన ఒప్పందంపై ఉభయ దేశాలమధ్య టెహరాన్‌లో 1960 ఆగస్టు 10న సంతకాలు జరిగాయి.

నేడు ఈ సర్వీసును ప్రారంభించిన చిహ్నంగా ఈరాన్ రాయబారి డా. జలాల్ అబ్దో, భారత పౌర విమాన యాన శాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ ప్రత్యేక లోహపట్టికలను ఇచ్చి పుచ్చుకొన్నారు.

బుధవారం మధ్యాహ్నానికి యుద్ధం నిలిపివేయాలి

భద్రతా సంఘం ఆదేశంతో తీర్మానం ఆమోదం

అనంతరం మూల వివాదపు రాజకీయ పరిష్కారానికి ప్రయత్నాలకు పూనిక

న్యూయార్క్, సెప్టెంబరు 20

భారత-పాకిస్తాను దేశాలు బుధవారం ఉదయం 12గంటలకు పోరు నిలిపివేయాలని ఆదేశిస్తూ భద్రతసంఘం ఈవేళ తీర్మానించింది. తీర్మానానికి అనుకూలముగా10ఓట్లు వచ్చాయి. రష్యా ఓటుచేయలేదు; వ్యతిరేకించి ఓటు చేసినవారులేరు. యుద్ధ విరమణ తర్వాత ఉభయదేశాలు తమసేనల్ని ఆగస్టు నాటికి ఉన్న ప్రదేశాలకు ఉపసంహరించుకోవాలని కూడా ఆదేశించినభద్రతాసంఘపుతీర్మానంలో ఇందుకు గడువు నిర్ధారించ బడలేదు

యుద్ధవిరమణ సేనల ఉపసంహరణలను పర్యవేక్షించేందుకు తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఈ తీర్మానంలో ఐక్యరాజ్య సమితి ఉన్నతకార్యదర్శిని భద్రతా సంఘం కోరింది. ప్రస్తుత పరిస్థితిని ప్రజ్వలింపజేసే ఎట్టిచర్యలకూ పూనుకోవద్దని ప్రపంచ రాజ్యాలను అన్నింటినీ భద్రతా సంఘం కోరింది కూడ.

యుద్ధవిరమణ తర్వాత ఈ వివాదానికి సంబంధించిన రాజకీయ వ్యవహారాన్ని పరిష్కరించేందుకెట్టి చర్యలు తీసుకోవలసిందీ ఆలోచించాలని భద్రతా సంఘం సంకల్పించింది.

నేడీ తీర్మానాన్ని నెదర్లాండ్స్ ప్రతినిధి ప్రవేశపెట్టాడు. శాంతి ప్రమాద పరిస్థితులు శాంతి ఉల్లంఘన చర్యలు దురాక్రమణ చర్యలకు సంబంధించిన సమితి చార్టరులోని 7వ ప్రకరణం తీర్మానంలో విస్పష్టం చేయబడలేదు

ఈ తీర్మానాన్ని తయారు చేసేముందు భద్రతా సంఘ సభ్యదేశాలు పదకొండూ 14 గంటలపాటు రహస్య మంతనాలు జరిపాయి. అనంతరం భారత కాలమానం ప్రకారం ఈ ఉదయం 10-30 లకు భద్రతా సంఘం సమావేశమై నెదర్లాండ్సు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

ఆసియాలో ఏర్పడిన అంతర్జాతీయ వివాదం ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా తక్షణం నిలిపివేయించడమే ఈ తీర్మానం. ముఖ్యోద్దేశమని నెదర్లాండ్సు ప్రతినిధి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ వివరించాడు. వేళ్లూనిపోయిన కాశ్మీర్ సమస్య రాజకీయ పరిష్కారానికి అవకాశం కల్పించడం కూడా ఈ తీర్మానం ప్రధానోద్దేశమని నెదర్లాండ్సు ప్రతినిధి శ్రీ డి. డి. లెయిస్ తెలిపాడు.

తీర్మానంపై ఓటింగ్‌కు ముందు పాకిస్తాన్ ప్రతినిధి యస్. యం. జాఫర్ మాట్లాడుతూ కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం కల్పించడం భద్రతా సంఘం కర్తవ్యమన్నాడు

తీర్మానాంశాల్ని అమలు పరిచే ఏర్పాట్లు చేసి తిరిగి భద్రతా సంఘానికి నివేదించాల్సిందిగా ఈ తీర్మానములో భద్రతా సంఘం సమితిఉన్నత కార్యదర్శిని కోరింది. కాశ్మీర్ సరిహద్దు రాజకీయ సమస్యలన్నింటి పరిష్కారానికి తర్వాత ప్రయత్నించవచ్చునాని ముందు శత్రుచర్యలు ఆగిపోవడం అవసరమని తీర్మానంలో ఉటంకించబడింది.

పాకు ప్రతినిధి ఆక్షేపణ

పాక్ ప్రతినిధి జాఫర్ తీర్మానాన్ని భద్రత సంఘం ఆమోదించడంలో రేడియో ప్రసంగం చేస్తూ తీర్మానాంశలకు ఆక్షేపణ తెలిపి వాటిని నిరాకరించవల్సిందని కోరాడు.

భారతప్రతినిధి వివరణ

భారత ప్రతినిధి శ్రీ ఎం.సి.చాగ్లా మాట్లాడుతూ యుద్ధ విరమణ ప్రతిపాదనను ఈదివరకేభారతదేశం ఆమోదించి ఉంది కాబట్టి తీర్మానంలో యుద్ధవిరమణ ఆదేశం భారత దేశానికి వర్తింప జేయరాదని తెలిపారు ఇప్పటివరకూ యుద్ధవిరమణకు అంగీకరించని పాకిస్తాన్‌నే యుద్ధని నిలిపివేయవలసిందిగా ఆదేశించాలని శ్రీ చాగ్లా అన్నారు.

యుద్ధ విరమణ అమలు జరుపబడకపూర్వమే పాకిస్తాన్ మరో కొత్త సంఘర్షణకు నాందిగా కొత్త దెబ్బ తీయడం శాంతించిందంటూ శ్రీ చాగ్లా పాకిస్తాన్ ప్రతినిధి మాట్లాడుతూ కాశ్మీరు సమస్య పరిష్కారము కానిచో మరో విస్తృత సంఘర్షణ జరుగగలదని హెచ్చరించిన విషయము భద్రతాసంఘము దృష్టికి తెచ్చారు. ఈ ప్రమాదము అలాగే ఉండనే ఉంది. అంతర్జాతీయావగాహనపట్ల పాకిస్తానుకు గల గౌరవము ఇంత చక్కగా ఉంది అని శ్రీ చాగ్లా భద్రతాసంఘానికి విడమరిచి చెప్పారు.

గోల్డ్‌బర్గు ప్రకటన

అమెరికా ప్రతినిధి భద్రతాసంఘం తాత్కాలిక అధ్యక్షుడునగు ఆర్థర్ గోల్డ్‌బర్గు నేడు ఆమోదించబడిన తీర్మానం చివరిపేజీచూడుడు

తాత్కాలిక ముఖ్యమంత్రిగా శ్రీ హితేంద్ర దేశాయి

వారం దినాల సంతాప ప్రకటన

అహ్మదాబాదు, సెప్టెం 20

గుజరాతు ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా నిన్న శత్రు విమానాల దాడికి గురై విమాన ప్రమాదంలో మరణించినందున నేడు మంత్రి మండలి సీనియర్ సభ్యుడు హోంమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి మంత్రి మండలి రాజీనామాను గవర్నర్ శ్రీ నిత్యానంద కానుంగోకు సమర్పించారు.

గవర్నర్ మెహతా మంత్రి మండలి రాజీనామాను ఆమోదించి అపద్ధర్మ ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సిందిగా శ్రీ హితేంద్ర దేశాయిని కోరారు.

వెంటనే శ్రీ దేశాయి, తదితర పూర్వ మంత్రివర్గ సభ్యులు రాజభవన్‌లో గుజరాతు ప్రధానన్యాయమూర్తి శ్రీ కె. ఎం. మెలాత్, శాసనసభాపతి శ్రీ పరేఖ్‌లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎస్. గిద్వానీ, ఐ.జి.పి తదితర ముఖ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం కావించారు.

గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ హైదరాబాదు నుండి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ ఆయన సృజనాత్మక మేధస్సుకలవారనీ మేధావి అనీ అనుభవజ్ఞుడైన విఖ్యాత నిర్మాణ కార్యకర్త అనీ జోహార్లు పంపారు.

వారందినాల సంతాపం

గుజరాతు ప్రభుత్వం శ్రీ మెహతా మృతిపట్ల విచార సూచకంగా వారం దినాలు సంతాపం పాటిస్తూ ప్రకటన చేసింది. సెప్టెంబరు 27వరకూ ఈసంతాపము పాటించబడుతుంది. వారము దినాలూ పతాకాలు అవనతంగా ఉండాయి. ఎట్టి బహిరంగ కార్యక్రమాలూ ఉండవు.

శ్రీ మెహతా మరణవార్త విన్న వెంటనే గతరాత్రి సీనియర్ మంత్రి శ్రీ హితేంద్రదేశాయి అధ్యక్షాన మంత్రివర్గం అత్యవసర సమావేశము జరిపి తక్షణ విచారణను ఆజ్ఞాపించింది. ఆ రాత్రికిరాత్రి విమానప్రమాదము జరిగిన చోటికివెళ్ళి ప్రత్యక్షసాక్షుల వాఙ్మూలాలనుసేకరించితేలిన అంశాం ప్రకారం శత్రుచర్యకు గురైనట్లు ముఖ్యమంత్రి బలి అయినట్లు ఈ ఉదయము ప్రకటించబడింది.

నేడు రాష్ట్రమంతటా పతాకాలు అవనతం చేశారు. బొంబాయిలోని మహారాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల మీద కూడా పతాకాలు సగానికి దించారు.

అహ్మదాబాదులో అన్ని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, కార్యాలయాలు మూసివేశారు. హోంమంత్రి హితేంద్రదేశాయి ఇంటికివచ్చి అనేకులు పరామర్శచేశారు.

శ్రీ మెహతా భౌతికకాయం

నిన్న విమాన ప్రమాదంలోమరణించిన గుజరాతు ముఖ్యమంత్రి శ్రీ మెహతా, ఆయన సతీమణి ఇతరుల భౌతికకాయాలను నేడు ప్రత్యేకంగా అహ్మదాబాదుకు తెప్పించారు. శ్రీ మెహతా కాయాన్ని ఆయన భవనం "సేవాసదన్"లో ఉంచారు. ఈసాయంత్రము 5 వరకూ ఆ భౌతికకాయాన్ని ప్రజాదర్శనానికి ఉంచారు. అనంతరం దుద్దేశ్వరఘట్టంలో అంత్యక్రియలకై భౌతికకాయం ఊరేగింపు సాగింది.

ఎన్. టి. రామారావు విజ్ఞప్తి

జయం మనదే

ఈనాడు మన భద్రతకోసం, దేశ గౌరవంకోసం దుష్టశత్రువు నెదుర్కొని భీకర సంగ్రామంలో ప్రాణత్యాగం చేస్తున్న సోదర భారత వీరసైనికుల సహాయార్థం దేశ రక్షణనిధి సేకరణకై నేను ఆంధ్రప్రదేశ్ ముఖ్య కేంద్రాలలో ప్రదర్శనలీయ సంకల్పించాను. నా అభిమానుల ఆదరణ; యావదాంధ్ర ప్రజానీకం ఆశీస్సులు; మా పరిశ్రమ అందదండలు ఈ ప్రజాహిత కార్యాన్ని జయప్రదం చేయగలవనే విశ్వాసము గతానుభవమే నన్నీ కార్యానికి పురికొల్పినవి.

నా అభిమానుల, కళాపోషకుల చలన చిత్ర పరిశ్రమయొక్క అనుబంధ వ్యాపార సంస్థల, సహకార సంపత్తులు, ఆశీస్సులు అర్థిస్తూ మాతృదేశ సంరక్షణకై తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంచేయ విజ్ఞప్తి చేస్తున్నాను.

జై హిం ద్

ఇట్లు,

మీ - ఎన్. టి. రామారావు

సెంట్రల్ రైల్వే

పోయిన రైల్వేడాక్యుమెంట్స్

దిగువ నుదాహరించిన డాక్యుమెంట్లు సికింద్రాబాద్ స్టేషన్ లో పోయినట్లు లేక కనుపించకుండా పోయినట్లు తెలియవచ్చింది. వీటిని వాటిని మోసం చేసి ఉపయోగించకూడదని ప్రజలకు హెచ్చరిక. సికింద్రాబాద్; లోకల్ ఎక్సెస్ ఫేర్ టికెట్ బుక్ నెంబర్లు: 007801 నుండి 007850 వరకు యివ్వబడినట్టి పూర్తి పుస్తకం కనుపించుటలేదు. లోకల్ ఎక్సెస్ ఫేర్ టికెట్ బుక్ నెంబర్లు: 761151 నుండి 761200 పూర్తి పుస్తకం 761151 నుండి 761161 వరకు ఉపయోగించినవి మరియు 761163 నుండి 761200 ఉపయోగించనిది కనుపించుటలేదు.

రాష్ట్ర రక్షణ మండలి

పారిశ్రామిక ఉత్పత్తి ఉపసంఘం తొలి సమావేశం

హైదరాబాద్, సెప్టెం 19

రాష్ట్రరక్షణమండలికి సంబంధించిన, పారిశ్రామిక ఉత్పత్తిపై ఏర్పాటు చేయబడిన ఉపసంఘం తొలిసమావేశము సెప్టెంబర్ 15వ తేదీన ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈరోజు చర్చలు తీసుకోవాలని నిశ్చయించడమయినది.

కార్మికులు, యజమానులనుకూడా కొంతమందిని పై ఉపసంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని నిశ్చయించారు. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఏ అధికారి సేవలన్న అవసరమైనప్పుడు యీ సంఘం వినియోగించుకోగలగాలని నిశ్చయించారు.

ఉత్పత్తి విధానాన్నిబట్టి, కార్మికులు రోజుకు ఒకగంట అధికంగా పని చేయడంగాని, లేదా నెలకు రెండు నెలవు దినాల్లో పనిచేయడంగాని చేయాలని యీ సంఘం తెలియజేసింది చాలామంది కార్మికులు రక్షణనిధికి తమ అదనపు పనివల్ల వచ్చిన డబ్బును విరాళముగా యివ్వడానికి సంసిద్ధులుగా వుంటారని కార్మిక ప్రతినిధులు తెలియజేశారు. అటువంటప్పుడు ఆ కార్మికుల మొత్తం విరాళానికి సమానముగా తాము కూడా విరాళముగా యివ్వగలమని యజమానుల ప్రతినిధులు తెలియజేశారు. అధికమైన విరాళాలు జాగ్రత్తగా లెక్కలువేసి, సక్రమంగా వాటిని రక్షణమండలికి లేదా ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి పంపించాలని నిశ్చయించారు. ఈ సొమ్మును మనదేశ రక్షణ కృషిలో అనుపులు కానిన జవాన్ల కుటుంబాల సంక్షేమం నిమిత్తం ఏర్పాటయిన విధవలు, దిక్కులేనివారి నిధివంటియోగ్యతగల వాటికి విరాళాలు యివడానికి ఉపయోగిస్తారు.

రాష్ట్రంలో 10శాతం పారిశ్రామిక ఉత్పత్తిని పెంచాలన్న ధ్యేయముతో యీ సంఘం ముందుగా పని చేయడం ప్రారంభించాలని నిశ్చయించారు. అదనపు విద్యుచ్ఛక్తి. నీరు మొదలయిన వాటికి సంబంధించిన విషయలనూ, కార్మికులు-యజమానుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలను కల్పించడానికి సంబంధించిన పనియాలనూ, ముడిసరకు అధికోత్పత్తికి సంబంధించిన విషయాలనూ అయిదు వర్కింగ్ గ్రూపులు పరిశీలించాలని, అవి యీదిగువ విధంగా ప్రత్యేక పారిశ్రామిక రంగాలకు ప్రాతినిధ్యంవహించేవిగా వుండాలని నిశ్చయించారు.

1. నిమెంటు, వస్త్ర పరిశ్రమ
2. చెక్కర, రసాయనికాలు, ఎరువులు పరిశ్రమ
3. ఇంజనీరింగ్ పరిశ్రమలు
4. గనుల ప్రత్యేకం పరిశ్రమ
5. కాగితం, నూలు, యితర పరిశ్రమలు.

ఈ గ్రూపులు 10శాతం పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, సిఫారసులను ప్రధాన కమిటికి అందజేయాలని నిశ్చయించారు

....

కొత్తరకం మైక్రోస్కోప్

600 అడుగుల ఎత్తునుండి పడేసినా చెక్కుచెదరదట

లండన్, సెప్టెంబర్ 20

ఒక వస్తువును 2,000 రెట్లు పెద్దదిగా చూపించే కొత్తరకం మైక్రోస్కోప్ ను లండన్ లో ఒకసంస్థయారు చేసినది. సిగరెటు పెట్టె కంటే కొంచెం పెద్దదిగా ఉంటుంది ఈ మైక్రోస్కోప్ మెక్ ఆర్థర్ మైక్రోస్కోప్ అని దీనికి పేరు. ఉష్ణమండల దేశాలలోనూ, అంటార్కిటికాలోనూ దీనిని ఉపయోగించి చూచినారు. పరీక్షలలో ఈ మైక్రోస్కోప్ ను 600అడుగుల ఎత్తున ఎగురుతున్న విమానంలోనుంచి భూమి మీదికి వదలేసినా చెడిపోలేదు. సరిగదా ఫోకస్ కు అయినా చెరుపు జరుగలేదు. ఉప్పు పట్టదు. కెమేరా లెన్స్ కు దీనిని అమర్చవచ్చు. అనగా టెలివిజన్ ఉపగ్రహాలకు కూడా ఉపయోగ పడుతుంది ఈ మైక్రోస్కోప్.

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ ఏకాదశి
రా 11-40 పుష్యమి రా 8-55
ఉత్తర 7-27 వరకు
[శాలివాహనశకము: 30-6-1887]
21-9-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 సెప్టెంబరు 1965 మంగళవారం

రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఉద్ఘాటన

—o—

ఒకవేళ కమ్యూనిస్టు చైనా తిరిగి దురాక్రమణకు పూనుకొని మనమీద దాడి జరిపినచో మనము ఆ దాడిని తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉన్నామని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మొన్న రాత్రి రేడియోలో మాట్లాడుతూ ఉద్ఘాటించినారు. ఏమి జరిగినా, యెటువంటి ఫలితాలు యెదురయినా కమ్యూనిస్టు చైనా దురాక్రమణను తట్టుకొని మన సరిహద్దుల సమగ్రతను సంరక్షించుకొనగలమని రక్షణ మంత్రి అభిప్రాయపడినారు. రక్షణ మంత్రి శ్రీ చవాన్ మొన్నరాత్రి రేడియోలో మాట్లాడుచు భారత ప్రజలకు వివరించినట్లు కమ్యూనిస్టు చైనా దురాక్రమణ దాడినుండి మన సార్వభౌమాధికారాన్ని, సరిహద్దులసమగ్రతను సంరక్షించుకొనవలసి యున్నది; యిందుకొరకు మనము ధైర్యసాహసాలతో, శౌర్యపరాక్రమాలతో పోరాడగలమని; చైనా దాడి జరిపినచో మన సైన్యాలు తమ ప్రతాపాన్ని ప్రదర్శించగలవని శ్రీ చవాన్ స్పష్టపరచినారు. రక్షణ మంత్రి శ్రీ చవాన్ చేసిన యీ ఉద్ఘాటనలో భారత ప్రజల అభిప్రాయాలు నూటికి నూరుపాళ్ళు స్పష్టముగా ప్రకటితమైనవి.

కమ్యూనిస్టు చైనా నిరంకుశ పాలకుల బెదరింపులకు, "తుది హెచ్చరికలకు" భారత ప్రజలు యెంతమాత్రము భయపడరను విషయము యిదివరకే సుస్పష్టమైనది. సిక్కిం — టిబెట్ సరిహద్దులలో నున్న భారత సైనిక కేంద్రాలను తొలగించి వేయవలెనని, మూడురోజులలో తొలగించకపోయినచో తీవ్రపరిణామాలు తప్పవని పెకింగ్ నియంతలు పెట్టిన మూడు రోజుల గడువు తీరిపోయినది; ఈ తుది హెచ్చరిక గడువును పెకింగ్ సామ్రాజ్యవాదులు మరి మూడు రోజులు పొడిగించినారు. తుది హెచ్చరిక గడువును మరి మూడు రోజులు పొడిగించినంత మాత్రాన పెకింగ్ యుద్ధోన్మాదులలో యేదో హృదయపరివర్తనము వచ్చినదనిగాని, లేక వారు శాంత్యభిలాషతో యీ పని చేసినారని కాని భావించడానికి వీలులేదు. ఈ పొడిగింపు చైనా కమ్యూనిస్టు విస్తరణ వాదులు, నూతన వలస వాదులు పన్నిన మరొక కుట్ర విశ్వాస ఘాతుకులు, ముష్కరులు అయిన కమ్యూనిస్టు చైనా పాలకులను యెంతమాత్రము నమ్మలేము.

కమ్యూనిస్టు చైనా ప్రమాదము శాశ్వతమైనది; మూడు రోజుల గడువు పొడిగించినంతమాత్రాన మనము ప్రమత్తులము కాగూడదు. భారతదేశపు ఆర్థిక అభివృద్ధిని, భారతదేశపు ప్రజాస్వామిక వ్యవస్థను, స్వాతంత్ర్యాన్ని సర్వనాశనము చేయడం కమ్యూనిస్టు చైనా పాలకుల పథకమని మనకు రోజురోజుకు స్పష్టముగా వెల్లడి యగుచున్నది. భారత, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ విరమణ జరుగడము చైనాకు యిష్టము లేదు. ఈ సంఘర్షణలు, పోరాటము యింకను కొనసాగవలెనని, యీ అగ్నిజ్వాలలో తన ఆజ్యాన్ని కుమ్మరించవలెనని కమ్యూనిస్టు చైనా ఉద్దేశ్యము. అందువలన కేవలము మాటలతో నేగాక మందుగుండు సామగ్రి, ఆయుధాలతో గూడా పాకిస్తాన్ కు కమ్యూనిస్టు చైనా పాలకులు అండగా నిలుచుంటున్నట్లు వార్తలు అందుచున్నవి. ఉత్తర సరిహద్దులలో మరొక యుద్ధరంగాన్ని సృష్టించి భారతదేశాన్ని సంకట పరిస్థితిలో యిరికించవలెనని, పాకిస్తాన్ మీద యుద్ధ భారాన్ని తగ్గించవలెనని కమ్యూనిస్టు చైనా ప్రస్తుత పన్నాగము. ఈపన్నాగానికి యీ మూడు రోజులలో కాకున్నా మరికొంత కాలానికైనా చైనా కార్యరూపము నీయగలదు. అందువలన కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదాన్ని తట్టుకొనడానికి మనము సర్వదా సంసిద్ధులమై ఉండవలసి యున్నది. రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఉద్ఘాటించినట్లు కమ్యూనిస్టు చైనా నిరంకుశత్వముతోను యుద్ధోన్మాదము, సామ్రాజ్యవాదాలతోను ప్రజాస్వామిక భారతదేశము జరుపనున్న పోరాటములో ప్రపంచములోని ప్రజాస్వామిక వాదులు, స్వాతంత్ర్య ప్రియులు మన పక్షాన నిలువవలసి యుండును,

---

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదులు మన జవాన్‌లకై రక్తదానాన్ని చేస్తున్న దృశ్యం. దీనిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. సత్యనారాయణ రాజు ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ కె. వి. సుబ్బారావు గారలు కలరు.

వరంగల్, కాకినాడ వైద్య-కళాశాలలు

రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ప్రకటన

వరంగల్, సెప్టెం 20

వైద్య, ఆరోగ్య సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ కె.వి. లాల్ వరంగల్ జాతీయ వైద్య కళాశాలను, కాకినాడ రంగనాయ వైద్య కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని మొన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఆవతరించిన రోజు నవంబరు 1వ తేదీన ఈకళాశాలలను ప్రభుత్వము స్వాధీనముచేసుకుంటుంది. ఈ కళాశాలలకు వారి దేవీలను ప్రభుత్వం భరిస్తుంది. ప్రభుత్వం తరపునుండి ఇచ్చటికి వచ్చిన ఉద్యోగులు మినహా తదితర ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రాంతీయ వైద్య విద్యా సంఘపు కార్య నిర్వాహక సంఘంలో మాట్లాడుతూ శ్రీ లాల్ పై విషయమును వెల్లడిచేశారు. వైద్యశాఖాధికారి శ్రీ ఎ.టి.యం. ఖాదర్ ఈ కళాశాలలు ఉన్నత పరిమాణా లందుకున్నాయని ఈ విషయమును కేంద్ర ప్రభుత్వము గూడా గుర్తించి ఇతర రాష్ట్రములలోని కళాశాలలు కూడ ఇట్టి ఉన్నత ప్రమాణాలను అందుకోవాలని ఆశించినట్లుగా వ్యక్తపరిచారు. ఈకళాశాలలు వాణిజ్య సంస్థలవలె పనిచేయుచున్నవన్న కొందరి అభిప్రాయము పొరబాటని, ఇవి కూడా యోగ్యతలను అనుసరించే విద్యార్థులకు ప్రవేశమిస్తున్నవని శ్రీ లాల్ విశదీకరించారు. జాతీయ వైద్య కళాశాల విద్యార్థులకు యం.బి.బి.యస్. అస్సాతి బోధనా సంస్థగా అభివృద్ధి పొందవలెనని ప్రభుత్వము ఆతురత పడుతున్నదని కూడా ఆయన వ్యక్తపరిచారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి రీత్యా డాక్టర్ల అవసరము ఎక్కువగు చున్నందున ఈకళాశాలలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొందురను విషయమై ఆయన సంతోషమును వ్యక్తపరిచారు.

నిజామాబాదులో ప్రాంతీయవైద్య కళాశాలనొకదానిని నిర్మించు సూచనలు ఉన్నాయని ఆయన అన్నారు. తెలంగాణా ప్రాంతంలో వైద్య కళాశాలలు, వైద్య సదుపాయములు అభివృద్ధిచేయు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయవంఘంవారినికాసు॥గాంట్లు

రాష్ట్రమంతటా రక్షణనిధి విరాళాలు సేకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 20

శాసనసభ సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య దేశ రక్షణకు గాను తన సేవను వినియోగించుకోవచ్చునని ప్రభుత్వమునకు తెలియజేశారు.

విరోధి దురాక్రమణ నెదుర్కొనుట ప్రతి భారతీయుని పవిత్ర విధ్యుక్త ధర్మమని మన ప్రధాని శ్రీ శాస్త్రికి ఆయన వ్రాశారు. శాసన సభ్యుడుగా తన వేతనములో నెలకు 10 రూపాయల వంతున రక్షణ నిధికి యుద్ధవిరమణ జరుగునంతవరకు ఇస్తానని ప్రభుత్వమునకు ఆయన తెలిపారు-

మునిసిపల్ సహకార యూనియన్

మునిసిపల్ సహకార యూనియన్ ఉద్యోగులు కార్మికులు బాదాపు 6 వేల మంది పాకిస్తాన్ దురాక్రమణ దృష్ట్యా అదనపు శ్రమ పనిచేస్తామని రక్తదానము చేస్తామని తీర్మానించారు.

ఫిలిప్సు రేడియో కంపెనీ

భారత ఫిలిప్సు రేడియో కంపెనీ వారు వారి మేనేజింగు డైరెక్టరు డబ్ల్యు. ఎ సి. హెచ్. బాస్ చార్టు ద్వారా భారత సైనికుల వినియోగార్థము 50 ట్రాన్సిస్టర్ రేడియోలను పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజా నాయుడికి అందజేశారు.

పశువైద్య కళాశాల సిబ్బంది

పశువైద్య కళాశాల సిబ్బంది యూనియన్ వారు వారి సభ్యుల నుండి దేశరక్షణ నిధికి విరాళములు వసూలు చేయుటకు తీర్మానించారు.

వనపర్తి పాలిటెక్నిక్

వనపర్తి కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ సంస్థ విద్యార్థులు ఇతర పాఠశాలల బాలబాలికలతో కలిసి ఈనెల 18వ తేదీ సోమవారము సాయంకాలము 3 గంటలకు ఒక పెద్ద ప్రదర్శన జరిపి 5 గంటలకు వారి ప్రిన్సిపాల్ శ్రీ కె. రామిరెడ్డి అధ్యక్షతన ఒక బహిరంగ సమావేశము జరిపారు. దాదాపు 6000 మంది విద్యార్థులు ఇతరులు హాజరయ్యారు. బహిరంగసభలో పాకిస్తాన్ దురాక్రమణ తత్సంబంధమైన విషయములు విశదీకరింపబడ్డాయి. శ్రీ జగన్నాథరెడ్డి అధ్యక్షతన ఒక భారీ రక్షణ సంఘము ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు తదితరులు దాదాపు 100 మంది మన జవాన్‌ల సహాయార్థము రక్తదానము చేయుటకు ముందుకు వచ్చారు. అప్పటికప్పుడే ప్రజలు 15000 రూపాయలు చందాలిచ్చుటకు సమ్మతి తెలిపారు. భారీ రక్షణ సంఘమువారికి చందాలు వసూలు చేయుమని నప్పచెప్పారు.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ సంస్థ విద్యార్థులు ఉద్యోగులు 2000 రూపాయలు విరాళమిచ్చారు. దీనిలో 1000 రూపాయలు కాశ్మీరు సహాయనిధికి గాను జమ్మూ-కాశ్మీరు ముఖ్యమంత్రికి పంపారు. మిగత 1000 రూపాయలు జాతీయ రక్షణనిధికి పంపారు.

నారాయణపేట ప్రజలవిరాళాలు

మహబూబునగర్ జిల్లా నారాయణపేట వాస్తవ్యులు పాకిస్తాన్ దురాక్రమణ నెదుర్కొంటున్న మన సైనికులకు మద్దతు చేయు నిమిత్తము ఐచ్ఛిక విరాళములు వసూలు చేయవలెనని ఒక

తీర్మానము ప్రతిపాదించారు. ఇందు నిమిత్తము శాసనసభ సభ్యుడు శ్రీ రామచందర్ రావు కల్యాణి కన్వీనరుగా ఒక ఆడ్ హాక్ సంఘమును ఏర్పాటు చేశారు.

ఈ సంఘము వారు ఈ నెల 15 తేదీ వసూళ్ళు ప్రారంభించి 5870-81 రూపాయలు హడావుడి వసూలు చేశారు. ఈ ద్రవ్యమును మన ప్రధానికి దేశ రక్షణ నిధికి గాను పంపారు.

జడ్‌చర్ల ప్రజల విరళం

శాసన సభా సభ్యుడు శ్రీ కె. కేశవులు అధ్యక్షతన ఈ నెల 12తేదీ జడ్‌చర్లలో ఒకబహిరంగ సమావేశము జరిగెను. ఈ సమావేశములో ప్రజలకు పాకిస్తాన్ దురాక్రమణను గూర్చి ఈట్టి పరిస్థితులలో ప్రజల విద్యుక్తధర్మము మ గూర్చి విశదీకరించ బడెను. దేశ రక్షణనిధికి గాను 1214 రూపాయలు విరాళాలు వసూలు చేయబడెను.

నిజామ్ పంచదార ఫ్యాక్టరీ

మక్కర్ నగర నైజామ్ పంచదార ఫ్యాక్టరీ ఉద్యోగులు కార్మికులు దేశరక్షణనిధికి విడివిగా విరాళములిచ్చి ప్రశంసనీయమైన త్యాగమును చూపారు.

జనరల్ స్టోర్సు గుమాస్తా శ్రీ ఆర్. సి. కాషికర్ తన్నర నెలల లోపల్ను జాతీయ రక్షణ నిధికి విరాళముగా నిచ్చారు. 1962సంవత్సరంలో చైనా దురాక్రమణ సందర్భమున కూడా ఇతను ఇట్లే భూరివిరాళమిచ్చారు, ఇతను 250 రూపాయలు విలువచేయు తన చేతిగడియారమునుకూడా విరాళముగా ఇచ్చారు.

సర్కిల్ ఆఫీసర్ శ్రీ ముజాద్ ముజ్‌ఫర్ తన సెప్టెంబరు జీతము సంతయు విరాళముగా నిచ్చారు.

ప్యాన్‌మన్ శ్రీ అబ్దుల్లా యుద్ధ విరమణవరకు తన జీతంలో ప్రతినెలా 100రూపాయలు విరాళముగా ఇస్తానన్నారు. ఫిట్టర్ శ్రీ గౌసుద్దీన్ ప్రతినెలా 15 రోజుల జీతము విరాళముగా ఇస్తానన్నారు.

ప్రజలలో శ్రీ కోటిరెడ్డి 111 రూపాయలు, అల్వాపోటల్ యజమాని శ్రీ మహమ్మద్ 110 రూపాయలు, శ్రీ హజీమియాన్ 101 రూపాయలు విరాళాలు ఇచ్చారు.

మిగతా కార్మికులందరూ ప్రతినెలా ఒకదినము జీతము యుద్ధనిధికి విరాళముగా నిస్తామన్నారు. ....—

ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సంతాప తీర్మానం

హైదరాబాద్, సెప్టెం 20

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం యీఉదయం సమావేశమై గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా విషాద మరణానికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తాను విశ్వేశ్వరరావు గుజరాత్ గవర్నర్‌కు సంతాప సందేశం పంపారు. స్వర్గీయ మెహతా నిజాయితీపరుడైన దేశభక్తుడనీ దేశానికి ఆతని సేవ అపూర్వమైనదనీ ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిముక్కల రామయ్య తన తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ స్వర్గీయ మెహతా మహాత్మా గాంధీ సన్నిహిత అంతేవాసి అనీ సమర్థుడైన పరిపాలకుడని స్టేట్స్ పీపుల్ ఆర్గనైజేషన్ ను స్థాపించి నిర్వహించిన కార్యకర్తఅనీ పేర్కొన్నారు.

గతరాత్రి శ్రీ మెహతా మరణవార్త విన్న వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తన తీవ్ర పరితాపాన్ని వెల్లడిస్తూ సందేశం ఇచ్చారు. స్వర్గీయ మెహతా గొప్ప గౌరవనీయ వ్యక్తి అనీ బహు పదవులలో ఆయన దేశ సేవ చేశారనీ ఈ తరుణంలో ఆయన స్మృతి దేశానికి తీరనినష్టమనీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు,

కోరినట్లుగా ఆయన వెల్లడి చేశారు. ప్రాంతీయ సంఘపు చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి కాకతీయ కళాశాల సమస్యలను విశదీకరిస్తూ అందులో జరుగుతున్న పనులన్నీ పూర్తియటకు 16.50 లక్షల రూపాయలు కావలసి యుండునని చెప్పారు. ఈ ప్రాంతీయ వైద్యవిద్యా సంఘమునకు జిల్లా కలెక్టరు శ్రీ హాలీం అధ్యక్షతవహించారు

శత్రుచర్యకుగుజరాత్ ముఖ్యమంత్రి బలి

కచ్‌లో పాక్ విమానం కాల్పులవల్ల విషాద పరిణామం

గుజరాత్ ప్రభుత్వ ప్రకటన

అహ్మదాబాద్, సెప్టెంబరు 20

నిన్న గుజరాత్ ముఖ్య మంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా ఆయన సతీమణి మరి ఆరుగురు కలిసి ప్రయాణము చేస్తున్న విమానం కచ్ భూభాగంమీద ఎగురుతుండగాగుర్తు తెలియని రెండు విమానాలు మీదుగా ఎగురుతూ వచ్చి ఆ విమానాన్ని కాల్చి కూల్చి వేసి పశ్చిమ పాకిస్తాన్ దిశగా పారిపోయినవని నేడు గుజరాత్ ప్రభుత్వం సమాల విచారణలు సాగించి తేల్చి ప్రకటించింది.

గుజరాత్ ముఖ్యమంత్రి విమానము కిందుగా ఎగురుతూ ప్రయాణం చేస్తుండగా రెండు విమానాలు పైఎత్తున ఎగురుతూ దాన్ని వెన్నాడి వచ్చినట్లు ఆ విమానం కూలిపోయిన స్థలానికి చెందిన గ్రామాలవారు చూశారనివేటి ఉదయం గుజరాత్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనతెలియజేస్తున్నది. పైనఎగురుతున్న రెండు గుర్తుతెలియని విమానాలలో ఒకటి కిందుగా వచ్చి ముఖ్యమంత్రి విమానంపై కాల్పులు జరిపి పశ్చిమ పాకిస్తాన్‌లోని బదిన్ వైపువెళ్ళిపోయినట్లు కూడా గ్రామస్తులు చూశారు. ఆ పారిపోయిన విమానం కాల్చిన కొన్ని షెల్స్, వాటిభాగాలు కూలిపోయిన విమానంలో కనిపించాయి.

శ్రీ మెహతా ప్రయాణం చేస్తున్న విమానం మండుతూ భుజ్‌కు 80మైళ్ళ దూరాన కచ్ జిల్లాలోని మూలియా సమీపాన సుకాలి గ్రామం వద్ద కూలిపడింది. ఆ విమానంలో మొత్తము 8 మంది ఉన్నారు. అందరూ చనిపోయారు. కొన్ని శవాలు గుర్తుపట్టరానంతగా కాలిపోయాయి. విమానంలోఉన్నవారు: శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి, స్థానిక ప్రతికా విలేఖరి. ఒక రక్షణ శాఖాధికారి, ముగ్గురు వైమానికులు, ముఖ్యమంత్రి పి. ఏ.

ముఖ్యమంత్రి శ్రీ మెహతా ప్రయాణం చేసిన విమానం రెండింజన్‌ల విమానం. బొంబాయి నుండి ఈ విమానము నిన్న అహ్మదాబాద్ కు వచ్చింది. అక్కడి నుండి మధ్యాహ్నము రెండుంబావుకు శ్రీ మెహతా బృందం ఆ విమానంలో బైలుదేరింది. ఇటీవలగా పాకిస్తాన్ దాడులవల్ల నష్టపడిన ద్వారక, జాంనగర్ ప్రాంతాల పర్యటనకై శ్రీ మెహతా మిఠాపూర్ మీదుగా ప్రయాణం చేయ నుద్దేశించి ఆ విమానంలో బైలుదేరారు. ఈవిమానం మిఠాపూర్‌కు మధ్యాహ్నం 2-30 కు చేరాల్సి ఉంది. అనుకున్న ప్రకారము విమానం అక్కడికి చేరకపోయేసరికి దర్యాప్తులు ప్రారంభమయ్యాయి. కచ్ జిల్లాలో నాలియా అనుచోట విమానం కూలిపోయినట్లు తెలిసింది. ఈ ప్రమాదం నిన్న సాయంత్రం 4-35 లకు సుమారుగా జరిగింది.

గతరాత్రి ఈ వర్తమానం గుజరాత్ ప్రభుత్వానికి తెలియరాగానే భుజ్ జిల్లా కలెక్టరును, డి. ఎస్. పి. ని తక్షణమే వెళ్ళి పరిశీలనలు దర్యాప్తులు సాగించి నివేదించాలని ఆదేశాలు వెళ్ళాయి. ఈ అధికారుల నివేదికల్ని ఆధారము చేసుకొని నేటి ఉదయం గుజరాత్ ప్రభుత్వం నిన్న ముఖ్యమంత్రి విమానాన్ని శత్రు విమానాలు కూల్చినట్లు ప్రకటించింది. విమానం శత్రు చర్యకు గురి అయినదని ఆ ప్రదేశానికి వెళ్ళి వచ్చిన కలెక్టరు, ఇతరఉన్నతాధికారులు విశ్వసించారని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. వారి నివేదికలో ఆ విషయం స్పష్టపరుచబడిందని కూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

వీరమరణం పొందిన శ్రీమెహతాకులోకసభ సంతాపాంజలి

-సమగ్ర విచారణకు రాజ్యసభలో డిమాండు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

గుజరాతు ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా శత్రు విమానాల దాడికి గురయి నిన్న విమాన ప్రమాదములో మరణించినందుకు నేడు లోకసభలో తీవ్రసంతాపము వ్యక్తపరచబడింది. పాకిస్తాన్ ఈచర్య కిరాతకమూ వికృతమూనని సభ్యులు ఆగ్రహము ప్రకటించారు.

స్వర్గీయ బల్వంతరాయ్ మెహతాతో సన్నిహిత సంబంధముగల ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి, తదితరసభ్యులు ఆయన దేశానికి చేసిన సేవను, త్యాగాన్ని ప్రస్తుతించి కడకు ఆయన వీరమరణము పొందారన్నారు.

నేడు లోకసభ సమావేశం కాగానే ప్రధాని శ్రీ శాస్త్రి లేచి గద్గద స్వరముతో శ్రీ బల్వంతరాయ్ మెహతా శత్రువుల కిరాతకమైన దాడికి బలి అయినట్లు ప్రకటించారు. శ్రీ మెహతా ఆయన శ్రీమతికూడా ఈవిషాద సంఘటనలో మరణించడము తీవ్ర సంతాపకరమన్నారు గుజరాత్ ప్రభుత్వము విచారణలు జరిపించి ఈ ఉదయము వెల్లడించిన ప్రకారము శత్రుదాడికి గురై శ్రీ మెహతా ప్రయాణముచేస్తున్న విమానము కూలిపోయిందనీ ఆ ప్రమాదములో శ్రీ మెహతా దంపతులు మరి 6 గురు చనిపోయారనీ తెలిసింది. ఈ సంఘటనకు శత్రు చర్య మూలంకావడమే వాస్తవమైతే మన శత్రు నిర్మూలన దీక్ష దృఢతర మవుతుందనీ శత్రువులో పోరాడడానికి మరింత ప్రజ సంకల్పులం కావాల్సి రాగలదనీ శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా రెండు సంవత్సరాల క్రితము సరిగా సెప్టెంబరు 19 నాడే గుజరాత్ ముఖ్యమంత్రి త్యాన్ని స్వీకరించారు. ఆయన మరణము కూడా సరిగా ఆ తేదీనే సంభవించడము ఒక విశేషము. ఆయన హయాములో గుజరాత్ ప్రగతి మరెల్లప్పుడూ స్మరణీయము కాగలదు. ఏవో కొన్నిభేదాలున్నా శ్రీ మెహతా ఉత్తముడు, మర్యాదస్తుడు, దృఢనాయకుడు. అతిక్లిష్ట దశలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిత్వానికి ఏకగ్రీవముగా ఎన్నికైనారు. కచ్ కల్లోలం సందర్భముగా శ్రీ మెహతా తన కర్తవ్యాలను నిర్దుష్టముగా నెరవేర్చిన నాయకుడు. మన ముఖ్యమంత్రులలో సమర్థుడైన వారిలో శ్రీ మెహతా ఒకరు. ఆయన మరణవార్త దిగ్భ్రమ కలిగించింది. ఆయన లేనిలోటు తీర్చరానిది అని ప్రధాని తన శ్రద్ధాంజలి సమర్పించారు.

శ్రీ మెహతా బంధువులకు లోకసభ సంతాపాన్ని తెలుపాల్సిందిగా ఆయన సభాపతిని కోరారు.

పిమ్మట ప్రతిపక్షాల నాయకులు, ఇతరులు, సభాపతి తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

సంతకర్తల్ పార్టీ నాయకుడు ప్రొ॥ ఎన్. జి. రంగా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్ ప్రధాన కార్యదర్శిగా, ఎస్టేట్ మేట్లకమిటీ అధ్యక్షుడుగా శ్రీ మెహతా కాలించిన సేవల్ని ప్రస్తుతించారు.

సమగ్ర విచారణకై డిమాండు

శ్రీ మెహతా మృతి చెందిన విమానప్రమాద సంఘటనపై సమగ్రమయిన విచారణ జరిపించాలని ఈవేళ రాజ్యసభలో శ్రీ ఎ. బి. వాజపేయీ శ్రీ ఎ. డి. మణి (స్వ) డిమాండు చేశారు. పాకిస్తానీ విమానాలే వచ్చి శ్రీ మెహతా విమానాన్ని కాల్చి కూల్చాయా అన్న విషయం వివరాలు సభకు తెలుపాలని శ్రీ వాజపేయీ, మరి ముఖ్యమంత్రి వంటి ప్రముఖవ్యక్తి పరిశీలన పర్యటనకు వెళుతుంటే ఆయన విమానానికి ఫయిటర్ విమానాల కాపలా పెట్టలేదా అని శ్రీ మణి ప్రశ్నించారు.

రవాణామంత్రి శ్రీ రాజబహద్దర్ జవాబిస్తూ అన్నిరకాల విచారణలూ సాగించబడుతున్నాయనీ ప్రభుత్వానికి ఒక నిర్ణయానికి రావిలయిన సమాచార మంతా అందిన తరువాత సభలో ప్రకటన జరుగుతుందనీ చెప్పారు.

రాజ్యసభ సభ్యులు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఇటువంటి పరిస్థితుల్లో ఇట కురూట్ల మీద ప్రయాణము చేసే మా మూలు ప్రయాణికుల విమానాల జేమానికి ఏమి జాగ్రత్తలు గయికొన బడ్డాయని శ్రీ వీరేన్‌రాయ్ (కాం) ప్రశ్నించారు. గుజరాత్ ప్రధాన పట్టణాలన్నింటా విమాన విధ్వంసక శక్తఘ్నుల ఏర్పాటు జరిగిందా లేదా అని శ్రీ ఎం. సి పా తెలుగులో గోరారు,

అమృతసర్‌పై దాడికి విఫలయత్నం

ఒక శత్రువిమానానికి దెబ్బ

అమృతసర్ సెప్టెంబరు 20

పాకిస్తాన్ సబ్‌సెట్ విమానాలు నిన్న అమృతసర్ మీద బాంబులు వేయాలని బదుసార్లు ప్రయత్నపడి వచ్చాయి, కాని మన విమాన విధ్వంసక ఫిరంగులు వాటిని తర

రక్షణ నిధికి ఐదున్నర లక్షలు

కోయంబత్తూరులో మద్రాసు ముఖ్య మంత్రికి సమర్పణ

కోయంబతూరు, సెప్టెం 20

కోయంబతూరు జిల్లా పౌర రక్షణ సంఘం ఆదివారం నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన అఖిల పక్ష బహిరంగ సభలో జాతీయ రక్షణ నిధికి గాను ఐదున్నర లక్షల రూపాయలు సమర్పించబడ్డాయి. ఈనిధిని మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలానికి బహిరంగ సభలో సమర్పించారు.

జోధపూర్‌పై బాంబింగ్

జైపూర్, సెప్టెం 20

ఒక పాకిస్తాన్ విమానం ఈ వేళ తెల్లవారు జామున 3-45 నుండి 4-15లోపున రెండుసార్లు జోధపూర్ మీదికి వచ్చి 12 బాంబుల్ని వదిలింది. వాటిలో రెండు బాంబులు వెయ్యి పౌండ్ల బాంబులు కూడాను.

విమాన విధ్వంసక శతఘ్నులు వెంటనే కాల్పులు ప్రారంభించి శత్రు విమానాల్ని తరిమివేశాయి.

బాంబు ప్రయోగంవల్ల ఐదుగురు గాయపడినట్లు తెలుస్తున్నది. జోధపూర్ శివార్లలోగల సోడాయాష్ ఫ్యాక్టరీ, కాన్పూర్ గోదాముల గోడలు దెబ్బతిన్నాయి కూడా.

అజ్మేర్ సమీపంలో గత శుక్రవారము పాకిస్తాని విమానాలు రాకెట్ల ప్రేల్పడంవల్ల నల్గురు చనిపోయారనీ పన్నెండు మందిగాయ పడినారనీ జైపూర్ నుండి వార్త చేరింది. ఈ రాకెట్లు అమెరికా ఇచ్చినవి.

జామ్‌నగర్ మీద దాడులు

జామ్‌నగర్ విమానాశ్రయం ప్రాంతంపై నిన్న రాత్రి పాక్ విమానాలు రెండు సార్లు దాడి చేసి భారీ బాంబులను ప్రయోగించాయని అధికార రీత్యా తెలుస్తున్నది. ప్రాణనష్టం ఏమీ జరుగలేదు.

గత పన్నెండు రోజులలో జామనగరు పై పాకిస్తాన్ మూడోసారిగా దాడి జరిపిందన్నమాట.

ఈ విషమస్థితి నుండి సుదృఢ భారతావతరణ

సాంఘిక స్వచ్ఛంద సంస్థల సభలలో హోం మంత్రి శ్రీ నందా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెం 20

ప్రస్తుతం భారత దేశం ఈ క్లిష్ట పరిస్థితులలో తగిన అనుభవాల్ని పొంది పటిష్ఠమైన బలమైన దేశంగా నిలదొక్కుకో గలుగుతుందనే విశ్వాసం తనకు వుందని నేడు కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి యల్. నందా ఉద్ఘాటించారు.

ఉత్తర సరిహద్దులో మళ్ళీ చైనా అలజడి లేవనెత్తే అవకాశాలు వున్నాయని, పాకిస్తాన్ దుష్టవిన్యాసం కూడా బయట పడుతుందనే నమ్మకంతోనే కాను దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగాలని పట్టు బట్టినాని శ్రీ నందా వెల్లడించారు.

నిన్న ఇక్కడ జరిగిన అఖిల భారత సాంఘిక ధార్మిక స్వచ్ఛంద సంస్థల సమావేశంలో శ్రీ నందా ఉపన్యసించారు. వై సంస్థలు ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో నిర్వహించవలసిన విధులపై చర్చ జరిగింది.

ఈ విషమ పరిస్థితులలో స్వచ్ఛంద సంస్థలు ధరలను పెరగకుండా అరికట్టాలని, మతకలహాలు జరకుండా, వదంతులనువ్యాపించనీయకుండా, దేశసమైక్యతకు కృషి చేయాలని శ్రీ నందా ఉద్బోధించారు.

ఈ సమావేశానికి దేశంలోని 20 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

దేశ రక్షణ కార్యక్రమంలో 20 అంశాల కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం అంతర్గతంగా దేశ సమైక్యత, మత సామరస్యం, సైనికుల కుటుంబాలసంక్షేమం, శత్రుబాధిత ప్రాంతాల నుండి నిర్వాసులైన వారిపునరావాస కల్పన, ధరల స్థిరీకరణ, రక్తదానం, వదంతులను అరికట్టడానికి, పౌర రక్షణకు వాలంటీర్ల శిక్షణ మొదలైనవి.

మరో తీర్మానం ద్వారా ఈ సమావేశం పాకిస్తాన్ దురాక్రమణను, చైనా బెదిరింపును తీవ్రంగా ఖండించి ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారానికి హామీ ఇచ్చారు.

యుద్ధ రంగంలో ప్రాణాలు అర్పించిన మన సైనికుల కుటుంబాలకు ఎక్కువ నష్టపరిహారాన్ని ఇవ్వాలని, ముఖ్యంగా చనిపోయిన సైనికుల కుటుంబాలలో పెద్ద కుమారుడు ఎదిగే వరకు పూర్తి జీతం కట్టి ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానించింది.

ఈ స్వచ్ఛంద సంస్థల సభలు చేసిన తీర్మానాలను, నిర్ణయాలను ప్రధాన మంత్రికి, రక్షణ మంత్రికి తెలియజేయాలని కూడా నిశ్చయించారు.

చైనాకు జవాబు చెప్తాం

రక్షణమంత్రి శ్రీ చ్యవన్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెం 20

చైనా మనపై దురాక్రమణకు దిగే పక్షంలో దృఢమైన పట్టుదలతో ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ గత రాత్రి దేశ ప్రజల నుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో తెలిపారు.

చైనా బెదిరింపు చర్యల వల్ల మన ఉత్తర సరిహద్దులో తీవ్ర పరిస్థితి ఏర్పడినదని చైనీస్ సైనికుల సంచలనం సరిహద్దులలో కన్పిస్తున్నదని చ్యవన్ సూచించారు.

మన స్వాతంత్ర్యాన్ని భౌగోళిక సంఘటితత్వాన్ని రక్షించుకొనడానికి మన సాయుధ దళాలు ధైర్యంగా వీరోచితంగా పోరాడ సిద్ధంగా ఉన్నాయని రక్షణ మంత్రి తెలిపారు. చైనా దురాక్రమణ ప్రమాదం కేవలం భారత దేశానికి మాత్రమే కాదని ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛాస్వాతంత్ర్యానికే ప్రమాదమని అందువల్ల మిత్ర దేశాలన్నీ ఈ దురాక్రమణ నెదుర్కొనడంలో భారత దేశానికి తోడ్పడగలవని ఆశించారు.

పాకిస్తాన్‌తో నెరపిన పోరాటంలో మనం మన లక్ష్యాన్ని దాదాపు సాధించుకున్నామని అంత మాత్రాన ప్రమత్తంగా ఉండరాదని చైనా ప్రోత్సాహంతో పాకిస్తాన్ మరో దాడి జరుపవచ్చనిఎపరిస్థితులలోనైనా మన సరిహద్దుల మనం రక్షించుకోగలమని చ్యవన్ పేర్కొన్నారు.

హైదరాబాదు-ఎ

బుధవారం సెప్టెంబరు 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఇందిరా రంగారావు, 7-30 టి. సులోచన: వీణ, 7-45 అబ్దుల్ హమీద్, అఫ్జల్ హుసేన్: తుమీ 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 ఎమ్. ఎల్. ప్రవుల్లి,

11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ).

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం లోతులకోరినపాట "జలప్రళయం" రూపకం మాటామంతి 1-30 విరామ సంగీతం, 1-35 ఈ మాస పుపాట: 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, కన్నడ లోతలకు, 2-10 ఉ-వా, 2-20 రహీముద్దీన్ ఖాన్ డాగర్

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతము, 6-00 పద్య పఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, 7-30 చిత్రసీమ 7-45 కాలచక్రం ప్రసంగము పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి, 8-00 ఆకలిమందు నాటిక రచన: కె. చిరంజీవి, 8-30 విజ్ఞానికి ఉదన్. రాడార్ ప్రసంగము (హిందీ) ఎం.డి చతుర్వేది,8-45 సుగంధసంగీత్: 8-55 ట్రాఫిక్ ఫర్ టుడే 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 కె.డి. కటికర్: ఖయాల్, 10-00 కడపలోని హజ్రత్ మగ్దూముల్లాహ ఉర్స్‌పై రేడియో సమీక్ష, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ బి

42.02 మీ(7140 కిలోసై)

ఉ॥ 11-45 టి. సులోచన: వీణ, 12-30 హైదరాబాదు ఎ వరె, 2,01 టి.సులోచన వీణ,

60.24 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవరె,9-15 తెప్పలోతగ్గ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వరె, 9-45 ఎమ్.ఎల్. ప్రవుల్లి 10-30 హైదరాబాద్ ఎ వరె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ, 7-45 టి. కె. గోవిందరావు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వరె,

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం కావ్యజగత్ నాటిక 1-00 మహిళా సమాజం 1-30 గానసుధ 1-40 హిం-వా, 1-50 తె-వా,

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాదువరె. 6-00 పద్య పఠనం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయికవిషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, 7-30 పేదరాసి పెద్దమ్మ ప్రవచనము మొక్కపాటి నరసింహశాస్త్రి, 7-40 ఈ నెల పాట, 7-45 లలిత సంగీతము, 8-00 నాటిక 8-30 హిందూస్థానీ సంగీతం 8-45 వాద్యబృందం 8-55 టాఫిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్ 9-25 విశ్రామ సంగీతము, 9-30 ఆంగ్ల ప్రసంగ 9-45 ప్రకటింపబడును 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

రక్షణనిధికి హైద్రాబాద్ ఫిలిం పరిశ్రమనుండి రు. లక్షవిరాళం

(మా విలేఖరి)

హైదరాబాదు, సెప్టెం 20

హైదరాబాదులోని చలనచిత్ర పరిశ్రమరంగంలోని వారంతా కలిసి దేశ రక్షణ నిధికి లక్షరూపాయల విరాళం అందజేయ సంకల్పించారు.

అక్టోబరు 2వ తేదీ - గాంధీ జయంతి నాడు- ఈవిరాళానికి సంబంధించిన చెక్కు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సమర్పించనున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాదులోని చలనచిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, నటీనటులు, ఇతరఫిలింప్రముఖులు అంతా కలిసి ఈ విరాళాన్ని సేకరిస్తున్నారు.

11 వ సంయుక్త వారం

ఎస్. ముఖర్జీస్:

"లీడర్"

టెక్నికలర్, ఫిల్మాలయస్కోప్

తా: దిలీప్ కుమార్, వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతిలాల్

దర్శకత్వం: రామ్‌కుమార్ సంగీతం: నౌషాద్

నౌరంగ్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ఆటలు: 1-30, 4-45, 8-00

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

7 వ సంయుక్త వారం

కురుక్షేత్ర సంగ్రామ రంగాన్ని చూచి ఆనందించండి.

ఎ. జి. ఫిల్మ్స్:

మహాభారత్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: ప్రదీప్ కుమార్, పద్మిని, బి.సరోజాదేవి, అభిభట్టాచార్య, మున్‌హర్ దేశాయ్, జీవన్.

దర్శకత్వ: బాబూభాయ్ మిస్త్రీ

సంగీతం: చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: ఉ॥ 1-30, 4-45, 8-00

రీగల్ - బారంగాబాద్

విజయా రిలీజ్

నేటినుండి గురువారం వరకు ప్రతిరోజు ఉ॥ 11-30కు

ప్రత్యేక ఆటలు

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

గుడిగంటలు

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, గిరిజ.

ఆషా టాకీస్

కాలిబండ, హైద్రాబాద్

తగ్గింపు రేట్లపై

15 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

ప్రభాత్ - హైదరాబాద్ ఆటలు: 12-15, 4-00, 7-45

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 4-15, 8-00

రెండు థియేటర్లలో "పాకిస్తాన్ దురాక్రమణ" యొక్క తాజా వార్తా చిత్రం చూపించబడుచున్నది

నేడే చూడండి:

హైదరాబాద్ మూవీస్, అవార్డ్ విన్నర్

కీలుబొమ్మలు

రాహత్ మహల్ - ముషీరాబాద్

నేడు రెండాటలు: 3-0, 6-30

నేడే చూడండి నేడే చూడండి

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ అర్ట్సు:

* దేవత * (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళీ ఝాన్సీ ది డాగ్, కంగర.

సాగర్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 12-00, 3-30, 6-45.

వాణి రిలీజ్

ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండి

ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండి! ఫ్రీత్ 1 గ్రాము అల్యూమినియమ్ పౌడర్ ప్యాకెట్ కొనండి. ఆనోపాల్ మరీ చాలా అధికం! ప్యాకెట్ కు ఇంచుమించు 15 పైసలు తప్ప మీరేమీ ఖర్చుకుండా. మరియు ఆనోపాల్ పౌడర్ సబ్బుతో సమ్మిళితమై — పర్చేసు, ఎరిందు, కపిరిణ, గ్రీసు, మసి, మరకలు, నువ్వాళ్లి మొదలైన వాటిని తెల్లగా చేయును. ఆనోపాల్ పెట్టినట్టు వస్త్రంలో, పాని కలుగకుండా, మూడు పదిరెండు నిమిషాలు ఆగండి తెల్లగా చేయును. ఇప్పుడే, మీ కోసం ఆనోపాల్ ప్యాకెట్ కొనుక్కోండి!

ఆనోపాల్ అన్నిటికన్న అధికంగా తెల్లగా చేయును

మెస్సర్స్ గైలర్ ఇండియా లిమిటెడ్, పి. బి. నెం. 7103, బొంబాయి-1 ఇండియా

ఆనోపాల్ పౌడర్ ఫ్రీత్ 1 గ్రాము అల్యూమినియమ్ పౌడర్ ప్యాకెట్ కొనండి

అంబాలాలో సెయింట్ పాల్ కెథీడ్రల్ తునాతునకలు

మళ్ళీ పాకిస్తాన్ దాడి ఫలితము

అంబాలా, సెప్టెం 20

అంబాలా నగరంపై మళ్ళీనేటితెల్లవారుజామున మరో సారి పాకిస్తాన్ విమానాలు వెయ్యిపౌండ్ల బాంబులు విడిచాయి. చరిత్ర విఖ్యాతమైన ఆంగ్లికన్ చర్చిఅగు 150 సంవత్సరాలనాటి సెయింట్ పాల్ కెథీడ్రల్ నేటి పాకిస్తాన్ విమాన దాడికి నేలమట్టమైంది.

బాంబులు సరిగా కెథీడ్రల్ మీదనే పడ్డాయి. కప్పును చీల్చుకొని అవి లోనికి పడి హాలులో ప్రేలి పోగా మార్పు, పశ్చిమ, దక్షిణదిశల్లోని గోడలన్నీ కూలిపోయి కెథీడ్రల్ సర్వనాశనమైంది. కెథీడ్రల్‌కు గల చారు నిర్మాణాలు, దర్వాజాలు, కిటికీలుఉదయానికి కూడా మంటల్లోనే ఉండగా అగ్ని నిర్వాపక దళాలు వచ్చి ఆర్పుతున్నాయి.

ఈ దాడి తెల్లవారుజామున 3-45 లకు జరిగింది.

బిషప్ రెవరెండ్ డబ్ల్యు.సి. ఆనందతన తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ ఈ నష్టం తీరరానిదన్నారు.

చర్చి తునాతునకలై పడిఉన్న ప్రదేశాన్ని నేటి ఉదయం అశేష ప్రజానీకం వెళ్ళి చూశారు.

శ్రీ ఆర్. డి. బిర్లా భూరి విరాళం

బొంబాయి, సెప్టెం 20

జాతీయ రక్షణనిధికి లేక ప్రధాని ఏ ఇతర నిమిత్తమైనా వాడటానికి రు. లక్షా 51 వేలను ఆర్. డి. బిర్లా విరాళముగా పంపారు.

కారు ప్రమాదంలో మద్రాస్ మంత్రికి గాయాలు

మద్రాసు, సెప్టెం 20

వెల్లూర్ నుండి మద్రాసుకు తిరిగి వస్తూ మద్రాసు స్థానికి స్వపరిపాలనా శాఖ మంత్రి యస్. యం. ఎ. మజీదు తమిళనాడు కాంగ్రెసు కమిటీ కార్యదర్శి అజీజ్ నిన్న ఉదయం కారు ప్రమాదానికి లోనయి గాయపడినారు.

ఖోఖ్రాపార్ వద్ద శత్రువు రైల్వే లైను ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెం 20

పశ్చిమ పాకిస్తాన్‌లో అంతర్జాతీయ సరిహద్దుకు 8మైళ్ల లోపున ఖోఖాపార్ కు పశ్చిమంగా భారతసేనలు దాడిజరిపి ఒక రైల్వే లైనును ఎగురగొట్టాయి.

మునాబావ్ ప్రాంతంలో మనసైన్యం కులపై శత్రువు ఈనెల 16న చేసిన దాడి తిప్పికొట్ట బడింది ఒక పాకిస్తానీ సైనికుడు పోలీస్ వధింపబడి ఇద్దరు పట్టుకొన బడినారు. రాజస్థాన్ పాకిస్తాన్ సరిహద్దులో గారాదా రోడ్ స్టేషన్‌కు పశ్చిమాన 24 మైళ్ళదూరములో ముబావావ్ కలదు. గత రాత్రి జామేనగర్ పై పాక్ విమానాలు దాడి చేసినా ఎట్టి నష్టం కలుగలేదు. మన విమానాలు నేటి ఉదయము పాకిస్తాన్‌లోని సర్గోధా విమానస్థావరంపై దాడి చేసి విమానాశ్రయానికి అక్కడి యంత్ర సామగ్రికి నష్టంకలిగించాయి.

మన దేశపు వివిధ ప్రాంతాలపై శత్రు విమానాలు జరిపిన దాడి ఫలితాల వైమానికదళ ప్రధాన కార్యాలయం పరిశీలిస్తున్నది. పాక్ విమానాలు వేసేబాంబులవల్ల మన సైనిక స్థావరాలకు నష్టంకలుగడంలేదు. ప్రజల ఆస్తి ప్రాణాలకే నష్టం సంభవిస్తున్నది. ఈ పాక్ దాడులవల్ల ఇప్పటి వరకు 200 పౌరులు చనిపోవడము 800 కు పైగా గాయపడటము జరిగింది. జమ్మూకుసమీపంలో ఒక గ్రామముపై పాక్ విమానదాడివల్ల 28 మంది పౌరులు చనిపోయారు. 40 మంది గాయపడినారు పలు ఇండ్లు కూలిపోయాయి. ఒక గురుద్వారాదెబ్బతిన్నది. 50 పశువులు చచ్చాయి. పాక్ విమాన దాడులవల్ల అప్రాంతాల ప్రజలధైర్య స్థయిర్యాలు ఏమీ తెడలేదు పైపెచ్చు ప్రతీకార వాంఛపెరిగింది.

ఇండియాకు జెక్ ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెం 20

ఇండోపాక్ యుద్ధంవల్ల తమ ఆందోళనను వ్యక్తపరుస్తూ చైనాపై ఖరిని తాను నిరసిస్తున్నానని జెకోస్లావాకియా ప్రధానమంత్రి జోసెఫ్ లేనార్ట్ ప్రకటించాడు.

మోన్న ఇక్కడ భారతరాయబారి శ్రీ మాథుర్ జెక్ ప్రధానిని కలుసుకున్నాడు. ఆసందర్భంలో జెక్ ప్రధాని మాట్లాడుతూ కాశ్మీరు భారత జెక్ భాగమని తాము విశ్వసిస్తున్నామని జెక్ ప్రధాని పునరుద్ఘాటించారు.

పాకిస్తాన్‌తో పోరాడుతున్న భారత్ పట్ల తమ ప్రభుత్వానికి సానుభూతి సహాయ దృక్పథం వుందని జెక్ ప్రధాని హామీఇచ్చారు.

గ్యాస్ సిలిండరు పేలి ముగ్గురి మృతి

మద్రాసు, సెప్టెంబరు 20

నిన్నరాత్రి వెర్నిసెల్లి ఫ్యాక్టరీలో గ్యాస్ సిలిండర్ ప్రేలడమువల్ల ముగ్గురు చనిపోయారు. ఈ ముగ్గురిలో ఫ్యాక్టరీ యజమాని 20 సంవత్సరాల కొడుకున్నాడు. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిటన్ ఆయుధాల సరఫరా ఆపడం కేవలం అన్యాయం

లోకసభలో రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

భారతదేశానికి బ్రిటిష్ ప్రభుత్వము తన ఆయుధాల సరఫరాను నిలిపివేయడము అన్యాయమని భారత ప్రభుత్వం భావిస్తున్నట్లు లోకసభలో నేడు రక్షణ మంత్రి శ్రీ వై.బి. చ్యవన్ తెలిపారు.

చైనాదురాక్రమణ జరిపినందువల్ల ఏర్పడిన పరిస్థితిని తట్టుకోడానికి బ్రిటన్ ఇవ్వజూపిన ఆయుధసహాయం ఇంకా సాగుతున్నదేగాని ఇది కొత్త సహాయం కాదనీ బ్రిటిష్ ప్రభుత్వము మాత్రము ప్రస్తుతపరిస్థితులదృష్ట్యా ఈ సరఫరాను నిలిపివేయదలిచినట్లు తెలిపిందనీ శ్రీ చ్యవన్ వెల్లడించారు.

కామన్‌వెల్తునుండి భారత్ వైదొలగే తీర్మానం

సెప్టెం 24న లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెం 20

కామన్‌వెల్తునుండి భారత సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలనే ఒక సభ్యుని తీర్మానాన్ని లోకసభలో సెప్టెం 24న చర్చిస్తారు.

ఈతీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యునిపేరు శ్రీభగవత్ ఝాజాద్ (కాం)

ప్రస్తుత భారత-పాక్ పోరాటములో బ్రిటిషు ప్రభుత్వ వైఖరి దృష్ట్యా పై అశం లేవు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో కూడా చర్చకు రాబోతున్నది

24-9-65 శుక్రవారం మ॥12-30కు విడుదల

శ్రావ్యమైన సంగీతంతో నిండిన మహత్తర సాహసకృత్యములుగల చిత్రం

హాంగ్‌కాంగ్ హాట్ హార్బర్

(తుస్టుమన్‌కలర్ అండ్ స్టీరియోరమ)

(వయోజనులకు మాత్రమే)

నాన్ బ్రాడ్ హారిస్, మాయాన్ కుక్, హారెస్టు ఫ్రాంక్, డొమినిక్ బాషెరో.

జమ్‌ఖుద్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-00, 6-00, 9-30

ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్ తెరువబడును

—హన్స్ పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

అత్యుత్తమ కుటుంబగాథా చిత్రం

గోకుల్ ఆర్టు థియేటర్స్:

విశాల హృదయాలు

(తెలుగు)

నాన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, జగయ్య, హేమలత, రేలంగి, గిరిజ, నాగభూషణం, చలం, నూతనవనిత చంద్రకళ

నిర్మాత: డి. కృష్ణమూర్తి

దర్శకత్వం: వి.ఎస్. నారాయణ సంగీతం: టి.వి. రాజు

దిల్‌షాద్ హైదరాబాద్ — **అంజలి** నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 10-30, 2-30, 6-30

మరియు శ్రీనివాస్ వరంగల్ — అశోక్ నిజామాబాద్

—తుస్టిండియా రిలీజ్

సియాల్‌కోట్ రంగములో ముందంజ

కసూర్, డేరాబాబా నానక్ రంగాల్లో మనసేనల పురోగమనం

న్యూఢిల్లీ సెప్టెంబరు 20

సియాల్‌కోట్ విభాగంలో భారత దళాలు మరికొంత పురోగమించి శత్రుబలాలపై ఒత్తిడిని పెంచాయి. కొన్ని క్రొత్తస్థావరాలు ఈ విభాగంలో ఆక్రమించి సియాల్‌కోట్ పసూర్ రైల్వేలైను సియాల్‌కోట్ ఉత్తరంగా కల రోడ్డుదారిని ధ్వంసం చేశాయి.

గత పదిహేను దినాలుగ భారత పదాతి సేనలు కొట్టిన చావుదెబ్బల వల్ల పాకిస్తాన్ సేనలు ఇక ఈ రంగం నుండి జమ్ము వైపు చొచ్చుకువచ్చే అవకాశాలుపూర్తిగా తుడిచి పెట్టుకోపోతాయి. ఈ చొచ్చుకువచ్చే ప్రమాదాన్ని నిరోధించుటానికే మన సేనలు సియాల్‌కోట రంగంలోకి నడిచాయి.

పసూర్ వద్ద నిన్న జరిగిన విమాన పోరాటంలో ఒక గ్నాట్ విమానం మనకు నష్టమైంది. పైలట్ క్షేమంగా ఉన్నాడు. సియాల్‌కోట రంగంలో సెప్టెంబరు 18నభారత దళాలు సుచేత్‌గఢకు ఉత్తరంగా రెండుమైళ్ళ దూరాన గల రెండు శత్రుస్థావరాల్ని చేజిక్కించుకొన్నాయి.

లాహోర్ రంగంలో భారత దళాలు ఇచ్చోగిల్ కాలువపై గ్రాండ్ ట్రంక్ రోడ్‌కు కలిసే కీలక ప్రాంతంలో గల ఒక వంతెనను కూలగొట్టారు.

కసూర్ రంగంలో భారత దళాలు కొన్ని విజయాల్ని సాధించాయి.

డేరాబాబానానక్ రంగంలో మన సేనలు ముందుకు నడుస్తున్నాయి.

పంజాబ్‌నుండి నూకల కొనుగోలు

భారత రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఆహార కొరతగల రాష్ట్రాల ప్రభుత్వాలు నిర్ణయించిన వారు వచ్చి పంజాబ్‌లోని మిల్లర్లు, వ్యాపారస్తులనుండి 15వేల టన్నులవరకు నూకలు కొనడానికి పంజాబ్ ప్రభుత్వం అంగీకరించినట్లు నేడు రాజ్యసభలో ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

మిల్లర్లు ఎవరివద్ద ఉన్నాయో వారితో రేటువిషయం మాట్లాడుకోవచ్చునట.

మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, గుజరాత్ యు.పి. రాజస్థాన్ ప్రభుత్వాలను పంజాబ్‌నుండి ఈ నూకలు కొనుక్కోవలసిందిగా కేంద్రంసూచించిందని ఆహారమంత్రి అన్నారు.

చైనా అల్టిమేటంపట్ల యు.ఎ.ఆర్. ఆందోళన

కైరో, సెప్టెం 20

చైనా భారతకుఇచ్చిన అల్టిమేటంపట్ల అరబ్ రిపబ్లికు చైనాకు తన ఆందోళనను తెలియజేసింది.

మొన్న శ్రీ శాస్త్రి ప్రత్యేక సందేశాన్ని ప్రెసిడెంటు నాసర్‌కు అందజేసిన తర్వాత యు. ఎ ఆర్. ప్రధాని అలీసాబ్రీ గతరాత్రి చైనా రాయబారి చెన్‌చియా కాంగును పిలిపించి ప్రత్యేక సమావేశం జరిపారు.

టుంకు ప్రకటన

చైనా భారత్‌పై మళ్ళీ దాడి జరిపితే మలేషియా పూర్తంలాగానే భారత్‌ను సమర్థించగలదని మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేడు ప్రకటించారు.

ఆసియాలో ప్రజాస్వామ్య సంరక్షణకు భారత్ మనుగడ అవసరమని ఆయన వివరించారు.



కమల్ హైదరాబాద్ — **రాజేశ్వర్** నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 12-30, 3-30, 6-30

ఉభయ దేశాల సైనిక నష్టాలు

తాజా వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 20

ప్రస్తుత పోరాటంలో ఉభయ దేశాలకు కలిగిన నష్టాన్ని పోల్చిచూస్తే భారతదేశంకన్నా పాకిస్తానే ఎక్కువ నష్టాన్ని పొందుతున్నదని వ్యక్తమవుతున్నది.

పాకిస్తాన్ మొత్తం 891 టాంకుల నష్టపడింది. ఇందులో 300 టాంకుల భారతపదాతి దళాలు ధ్వంసం చేసినవి. వీనిలో 222 పట్టాన్, 48 పర్షన్, 126 ఇతర రకాల టాంకులు. ఈఇతర రకాలలో చాఫీలే ఎక్కువగా కలవు. భారత సైన్యం 88 టాంకుల యథాస్థితిలో పట్టుకున్నది. వీనిలో 22 పట్టాన్, 14 పర్షన్, చాఫీటాంకులు. చెడగొట్టబడిన పాకిస్తాన్ టాంకులలో పని గూడా ప్రస్తుతం పోరాటంలో వాడటానికి వీలులేనివి.

విమాన బలంలోగూడా పాకిస్తాన్ 64 విమానాల నష్టపోయింది. ఇవికాక విమాన స్థావరాలపై జరిపిన దాడులలో భారతదేశం పలు విమానాల నష్టపరచింది. పాకిస్తాన్ కోల్పోయిన విమానాలలో 42 అమెరికన్ సాబ్రెఎఫ్-86, 5 సూపర్ సానిక్ ఎఫ్-104, 7 బి-57, 2 సి-130 రవాణా విమానాలు, రెండు నాల్గు ఇంజన్ల రవాణా విమానాలు, 6 ఇతర రకాల విమానాలు. పాక్ సైనికులు 3,599 మంది చనిపోయి ఉంటారనిఅంచనా. వీరిలో 32 మంది ఆఫీసర్లున్నారు. ఖైదీలుగా 448 మంది పట్టుబడినారు. వీరిలో 12 మంది ఆఫీసర్లు కలరు.

భారతదేశము 100 టాంకులను, 32 విమానాలను పోగొట్టుకున్నది. 976 మంది సైనికులు చనిపోయారు. వీరిలో 64 మంది ఆఫీసర్లు కలరు మన ఆఫీసర్లు దేశ స్వాతంత్ర్య రక్షణకై యెక్కువమంది అసువులు అర్పించడానికి కారణం వారు శమ సైన్యాల ముందు నడచి వారికి మార్గదర్శకాన్ని వ్యవహరించడమే.

తూర్పు సరిహద్దులలో పాకిస్తాన్ సైనిక సమీకరణ

లోకసభలో శ్రీమతి మీనన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 20

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ దళాల కేంద్రీకరణ జరుగుతున్నదని ప్రభుత్వం తగురక్షణ చర్యలు తీసుకుంటున్నదని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోకసభలో తెలిపారు. చైనా భారతదేశానికి అల్టిమేటం ఇచ్చిన తర్వాత పాకిస్తాన్ తూర్పు సరిహద్దులలో సైన్యాన్ని కేంద్రీకరించిదా అని ఎస్.ఎం. బెనర్జీ వేసినప్రశ్నకు శ్రీమతి మీనన్ పై సమాధానమిచ్చారు.

తూర్పు పాకిస్తాన్‌లో పలువురు చైనా సైనిక ఆఫీసర్లు అడ్వైజర్లు సాంకేతిక నిపుణులు ఉన్నారా? అని కామత్ ప్రశ్నించాడు. తూర్పు విభాగంలో చైనా పాకిస్తాన్ల దురాక్రమణ ఉద్దేశ్యానికి ఇటీవల చైనా యిచ్చిన అల్టిమేటమ్‌కు సంబంధం కలదని ప్రభుత్వం భావిస్తున్నదా? అని గూడా అడిగాడు.

సరిహద్దు గ్రామాలపై పాక్ బాంబులు

అమృత్‌సర్, సెప్టెంబరు 20

భారత భూభాగంలో వున్న చినా బిదీఖాండ్ సరిహద్దు గ్రామంపై గత రెండు పాక్ సాబర్ జెట్ విమానాలు బాంబులు వేశాయి. తత్ఫలితంగా ఒక గురుద్వారా భవనం బాగా దెబ్బతిన్నది.

పాక్ మెషిన్‌గన్ కాల్పులవల్ల కొన్ని పశువులు చనిపోయాయి. కొన్నిళ్ళల్లో కొన్నిభాగాలు కూలిపోయాయి.

ఇండో-పాక్ సరిహద్దుకు మూడు మైళ్ళ దూరంలో వున్న నరాలి గ్రామంపై కూడా పాక్ విమానాలు బాంబులు కురిపించాయి. ఈ సరిహద్దు గ్రామం భారత విభాగంలో వుంది. విమానాలు వేసిన బాంబులు కొంత పంటను పాడుచేశాయి. కొన్ని పశువులను బలికొన్నాయి.

మనుష్యులు ఎవరూ చనిపోలేదని పోలీసుల కథనం.

సార్వత్రిక సంస్మరణ :

నెహ్రూ అమరవాణి

గతంలో మన ప్రాదేశిక సమగ్రతకూ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ ముప్పు ఏర్పడిన సందర్భంగా మన స్వర్గీయ ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూ దేశ ప్రజల నుద్దేశించి చేసిన ఉద్బోధను విషమ పరిస్థితి ఏర్పడిన ప్రస్తుత తరుణంలో పునశ్చరణ చేసుకోవడం సముచితం.

"ఆసియాలోనూ, బహుశా సర్వ ప్రపంచంలోనూ చరిత్ర గతిలో కొత్త మలుపు కానవచ్చింది. మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ, ప్రాదేశిక సమగ్రతకూ ఏర్పడిన తీవ్ర ప్రమాదాన్ని మన సర్వశక్తి యుక్తులనూ సమీకరించి ఎదుర్కొనవాలి. ఈ ప్రమాదం మన దేశానికే పరిమితమైలేదు. అంతర్జాతీయ ప్రవర్తన ప్రమాణాలు కూడా మారయ్యాయి. ప్రపంచానికంతకీ యిది తెలదే. స్వేచ్ఛనూ ప్రాదేశిక సమగ్రతనూ కాపాడుకోవాలనేకాంక్ష కలిగి ఆత్మగౌరవంగల ఏ దేశమూ యీ సవాలుకు దాసోహమనదు. ఎట్టి పరిణామాలు నెదుర్కొనవలసి వచ్చినప్పటికీ భారత దేశం, మన ప్రియమైన మాతృభూమి యీ తెరిరింపులకు లొంగిపోదు. ఈ సవాలును మనం పట్టుదలతో ఎదుర్కొంటాము."

కేరళ కోస్తాలో గుర్తు తెలియని జలాంతర్గామి

త్రిచూరు, సెప్టెం 20

కేరళలోని బాలేపూట్ కోస్తాపై నేటి ఉదయం గుర్తు తెలియని జలాంతర్గామి నౌక కాన్పించింది. కొందరు జాలరులు తొలుత ఈ నౌకను చూచారు. అధికారులకు తెలిపారు.

కొచ్చిన్ నౌకా స్థావరం మరియు అలెప్పీ పొన్నానీ నౌకా పరిశీలన కేంద్రాలకు ఈ సమాచారం అందజేయబడినది. బాలేపూట్ కోస్తాకు ఈ జలాంతర్గామి 20 మైళ్ళ దూరములో కాన్పించినదట.

భద్రతా మండలి తీర్మానంపై పాక్ వర్గాల ధోరణి

అయూబ్ మంత్రి మండలి అత్యవసర సమావేశం

రావల్పిండి, సెప్టెంబరు 20

పోరాటవిరమణకు భద్రతామండలి ఇచ్చిన ఆదేశాన్ని పరిశీలించుటకై ప్రెసిడెంటు అయూబ్‌ఖాను నేటి రాత్రి మంత్రి మండలి అత్యవసర సమావేశాన్ని జరిపారు. తొలుత అయూబుఖాన్ విదేశాంగ మంత్రి భుట్టోతో బాహ్యరాజ్య సమితి తీసుకొనే చర్యను గూర్చి చర్చించారు.

భద్రతా మండలి తీర్మానానికి పాకిస్తాన్ అధికారవర్గాలు నిరాశనువెల్లడి చేశాయి. ప్రస్తుత ఘర్షణకు మూల కారణమైన కాశ్మీరు సమస్యను పరిష్కరించడానికి భద్రతా మండలి నిర్లక్ష్యం చేసిందని వీరన్నారు.

పోరాట విరమణ వెంట కాశ్మీరు సమస్య పరిష్కారానికై ప్రయోజనకర సంప్రదింపులు జరుపుటకు అగ్రరాజ్యాలు ఖచ్చితమైన న్యాయంతో ఇవ్వాలని భద్రతామండలిని అయూబు ఖాను కోరవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

పౌరరక్షణకు గ్రామీణ స్వచ్ఛంద దళాల వినియోగం

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 20

పౌరరక్షణతో పాటు, రైల్వే మార్గాలను సురక్షితంగా కాపాడడానికి శాంతి భద్రతలను భగ్నం కాకుండా చూడడానికి, ఆహార ధాన్యాల ఉత్పత్తిని హెచ్చించడానికి గ్రామీణ స్వచ్ఛంద దళాలను వినియోగించుకోవాలనిశేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఈనెలాఖరులోగా రాష్ట్రమంత్రులు జిల్లాలలో పర్యటనలు ప్రారంభిస్తారు. ఆ యా జిల్లా పరిషత్తులచైర్మన్‌లను, పంచాయత్ సమితుల అధ్యక్షులను, సర్‌పంచ్‌లను మంత్రులు కలుసుకొని గ్రామీణ స్వచ్ఛంద దళాల గురించి చర్చలు జరుపుతారు.

ప్రతి నెలకు రెండువేల చొప్పున మొత్తం 20 వేల మందిని పౌర రక్షణ చర్యలకు సహాయపడడానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని కూడా మంత్రివర్గము నిర్ణయించింది.

హైదరాబాద్‌పై విమానదాడులు జరిగే అవకాశం లేకున్నా ఏలాంటి తీవ్రపరిస్థితినైనా ఎదుర్కొడానికి సంసిద్ధంగా వుండాలని మంత్రివర్గం అభిప్రాయ పడుతున్నది.

భద్రతామండలి ఆదేశాన్ని పాటించుమని పాకిస్తాన్‌కు జపాన్ సలహా

టోకియో, సెప్టెం 21

భద్రతా మండలి విలువునసరించి ప్రస్తుత పోరాటాన్ని విరమించుమని ఆగస్టు 6వ తేదీన ఉభయ దేశాల సైన్యాలున్న స్థావరాలకు తమ బలాలను ఉపసంహరించుకోవలసినదిగా జపాన్ ప్రధాని ఇసాకోసాటో పాకిస్తాన్‌కు సలహా యిచ్చారు.

పాకిస్తాన్ రాయబారి జపాన్ ప్రధానిని కలుసుకొని ప్రసిడెంట్ ఆయూబ్ ఖాన్ ప దేశాన్ని అందివ్వగా సాటో ఇండియా పాకిస్తాన్‌లపోరాటం, చైనా భారత దేశానికి అల్టిమేటంఇవ్వడంపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. పాకిస్తాన్ రాయబారి ఈతనితో మాట్లాడుతున్న సమయంలో భద్రతా మండలి పోరాట విరమణకు పిలుపు ఇచ్చినవార్త విరికందినది. ఈదేశాల వివాదంలో ఇతర దేశాలు జోక్యము కలిగించుకోవడంవల్ల అంతర్జాతీయమయిన పరిణామాలు యేర్పడవచ్చని కాశ్మీర్ వివాదాన్ని సైనికబలంద్వారాపరిష్కరించుకొన చూడరాదని పాకిస్తాన్‌కు సాటో సలహా ఇచ్చారు.

భారత్-పాక్ మండలి తీర్మానాన్ని ఆమోదించకపోతే....

సమితి నిర్బంధాలు విధించే సూచన

బహిరాజ్యసమితి, సెప్టెం 20

వచ్చే 48 గంటలలోగా భారత్-పాక్ దేశాలు కాల్పుల విరమణ జరిపి భద్రతా మండలి తీర్మానాన్ని గౌరవిస్తాయనే విశ్వాసం తమకుకుందని బహిరాజ్య సమితిలోని దౌత్య ప్రతినిధులు నేడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

ఈ తీర్మానాన్ని ఉభయ దేశాలు తిరస్కరిస్తే సమితి చార్టర్‌ను ధిక్కరించి శాంతికి భంగము కలిగిస్తాయని సమితి రెండు దేశాలపై చర్య తీసుకోవచ్చునని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

చార్టర్‌లోని 25 ఆర్టికల్ లో సభ్యులు సమితి నిర్ణయాలను ఆమోదించి తదనుగుణంగా వాటిని అమలు పర్చాలని ఆదేశం వుంది.

నేడు భద్రతామండలి ఆమోదించిన తీర్మానం చార్టర్‌లోని 7 వ అధ్యాయానికి సంబంధించిన ప్రతి చర్యలను కూడా అమలుపరచ గలుగుతుంది

ఒకవేళ రెండు దేశాలు తీర్మానాన్ని తిరస్కరిస్తే సమితిప్రతిచర్యగా రెండు దేశాలకు ఆర్థిక సహాయాన్ని ఆపివేసి, వొత్తిడిద్వారా చివరికిసమితి సైనికజోక్యం ద్వారా కలుగజేసుకోవచ్చునని వొక దౌత్య ప్రతినిధి వివరించారు.

సమితి తీ ప్రతి చర్యలను అమలు పరిచే విషయములో చాలా అనుమానాలు వున్నాయి. ఈలాంటి నిర్బంధాలను తన సమ్మిళిత దేశాలపై అమలు పరచడం బ్రిటన్‌కు బొత్తిగా ఇష్టములేదు. రష్యా కూడా ఈ స్థితి అంగీకరించదు. అదువల్ల నిర్బంధాలు విధించే పథకములో రష్యా - బ్రిటన్‌లు వీటోను ప్రయోగించవచ్చునని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

ఓరియంటల్ సర్కస్‌కు మేయర్ ప్రశంస

హైద్రాబాదు, సెప్టెం 20

మేయర్ శ్రీమతి వి. సరోజినీదేవి పుల్లారెడ్డి, యీనెల 17 వ తేదీ రాత్రి నికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గేట్ ఓరియంటల్ సర్కస్‌కు ప్రారంభోత్సవం జరిపారు. అంటనగరాలలోని పౌరులు, వ్యాపారవర్తనిధులు, వాణిజ్య ప్రముఖులచే దేరా క్రిక్కిరిసిపోయింది. సర్కస్ ప్రొప్రైటర్ శ్రీ కె.కె.అచ్యుతన్ మేయర్‌కు స్వాగతమిచ్చారు. సర్కస్ అంశాలనన్నిటినీ తిలకించిన తర్వాత ఇండియన్ సర్కస్‌లలో ఎన్నడూ కని, విని ఎరుగని ప్రదర్శనలు యీ సర్కస్ కళాకారులు ప్రదర్శించారని మేయర్ అభినందించారు. ఈ సందర్భంలోనే శ్రీఅచ్యుతన్ జాతీయ రక్షణనిధికి వెయ్యిరూపాయలు చెక్కును ఆమెకు సమర్పించారు.

టాంకు విధ్వంసక క్షిపణులు

పాకిస్తానుచే నాటోగుర్తు కలవి ప్రయోగం

న్యూఢిల్లీ సెప్టెంబరు 20

లాహోర్ రంగంలో బుర్కీవద్ద జరిగిన పోరాటంలో పాకిస్తాన్ తొలి మూరుగ వాడిన టాంకు విధ్వంసక క్షిపణులలో నాటో గుర్తుకలవి పాకిస్తాన్ ఈ క్షిపణుల ఎక్కడినుండి సంపాదించినదో తెలియరాలేదు ఈ క్షిపణిని మనదళాలు త్వరలో ప్రదర్శనకు పెట్టనున్నాయి.

పాక్‌కు ఇరాన్ ఆయుధ సహాయం చేయలేదు

ఇరాన్ రాయబారి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 20

ఈరోజు ఇక్కడ భారత్‌లోని ఇరాన్ రాయబారి మన విదేశ వ్యవహారాల డిప్యూటి మంత్రి శ్రీ దినేష్ సింగ్‌ను కలుసుకొన్నారు.

భారత్‌కు ఇరాన్ నూతన సరఫరాను నిలిపివేయాలని ఇరాన్ ప్రభుత్వము నిర్ణయం తీసుకొన్నదనేవార్తనురాయబారి ఖండించారు.

ఇరాన్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు ఏలాంటి ఆయుధాలను కూడా సరఫరా చేయలేదని, కేవలం సానుభూతిగా కొన్ని అత్యవసరమైన వస్తువులను మాత్రమే పంపిందని ఇరాన్ రాయబారి వివరించినట్లు తెలుస్తున్నది.

లాహోర్ రంగములో మరో పాక్ విమానము కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెం 20

నేటి మధ్యాహ్నం లాహోర్ విభాగంలో జరిగిన విమాన పోరాటములో భారత విమానాలు ఒక పాకిస్తానీ ఎఫ్ 86 సాబ్రెజెట్ విమానాన్ని కూలగొట్టాయి. ఇది భారత విమాన దళం కూలగొట్టిన 82 వ పాకిస్తానీ సాబ్రెజెట్ విమానం.

ఫిరోజ్‌పూర్ విభాగంలో రెండు పాకిస్తానీ టాంకుల స్వాధీనం

జలంధర్, సెప్టెం 20

ఫిరోజ్‌పూర్ విభాగంలో ఒకచోట పంజాబ్ సాయుధపోలీస్ నేటిఉదయం మంచిస్థితిలో ఉన్న రెండు పాకిస్తానీ టాంకుల పట్టుకున్నారు. గత రాత్రి వొంటిగంటకు ఈ ప్రాంతములో పాకిస్తానీలు భారీగా కాల్పుల ప్రారంభించగా పంజాబ్ సాయుధ పోలీస్ వారి కాల్పుల త్రిప్పి కొట్టింది. మనసైన్యం సహాయంతో ఈ విధంగా పంజాబ్ సాయుధ పోలీస్ శత్రువులకు భారీ నష్టాన్ని కలిగించడమే కాక రెండు పర్షన్ టాంకులను మందుగుండు సామాగ్రిని పట్టుకున్నది.

ఒక పాక్ విమానం కూలి వేత

చండీగర్, సెప్టెం 20

గత రాత్రి నేటి వేకువజామున అంబాలాపై దాడిచేసిన పాకిస్తాన్ విమానాలలో వొకటి మనవిమాన విధ్వంసక ఫిరంగుల కాల్పులకు గురై అంబాలా పాటియాలా జిల్లాల సరిహద్దులోని శంభు అను గ్రామ సమీపంలో కూలిపడింది.

త్వరలోనే గుజరాత్ శాసనసభ కాంగ్రెసు పార్టీ సమావేశం

నూతన నాయకుడిని ఎన్నుకొనే సూచన

న్యూఢిల్లీ, సెప్టెం 20

స్వర్గీయ శ్రీ బల్వంతరాయ్ మెహతా స్థానంలో నూతన నాయకుణ్ణి ఎన్నుకోడానికి ఒకటిరెండు రోజులలో గుజరాత్ శాసనసభ కాంగ్రెసు పార్టీ సమావేశమవుతుంది.

ఈవిషయమై నేడు గుజరాత్ పి. సి. సి. అధ్యక్షుడు కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ కె. కామరాజ్‌తో ఫోన్ ద్వారా ప్రత్యేకంగా మాట్లాడారు.

ఈసమావేశానికి ఎ. ఐ. సి సి పరిశీలకులను పంపించ నవసరములేదని శ్రీ కామరాజు పి. సి. సి. అధ్యక్షుడికి చెప్పినట్లు తెలుస్తున్నది.

గంగానగర్ జిల్లా వైపు పాక్ బలాల కేంద్రీకరణ

జైపూరు, సెప్టెం 20

గంగానగరు జిల్లా సరిహద్దుకు అభిముఖంగా పశ్చిమ పాకిస్తానులోని ఖానల్ నగరువద్ద పాకిస్తానీ సైనికులు భారీగా కేంద్రీకరింపబడుతున్నారని ఇక్కడికి సమాచార మందినది.

తూర్పు పాకిస్తాన్ నుండి బ్రిటిష్ జాతీయుల ఉపసంహరణ

న్యూఢిల్లీ, సెప్టెం 20

తూర్పు పాకిస్తాన్‌లోగల వందలాది బ్రిటిష్ జాతీయులు రెండు రోజులలో భారతదేశమదుకారు పశ్చిమ పాకిస్తాన్‌లోని బ్రిటిష్ వారిని భారతదేశమునకు దాతగు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బుధవారం మధ్యాహ్నానికి యుద్ధం నిలిపివేయాలి

మొదటి పేజీతరువాయి

అత్యంత విశిష్టమైనది అపూర్వమైనది అన్నాడు, పరిస్థితికూడా అలా అపూర్వమైన దేనని అతడు ప్రస్తావించాడు. ఇండియా- పాకిస్తాన్‌లకేకాక సమితికే అది గొప్ప ప్రాముఖ్యము కేగల తీర్మాన మన్నాడు.

సర్వస్వతంత్ర సార్వభౌమాధిపత్య ముగల దేశాల విషయములో తీర్మానాలందు "డిమాండు" చేయడము అనే పదము సామాన్యముగా తేలిగ్గా వాడడము జరుగదంటూ గోల్డుబర్గు అంతమాత్రాన ఆ రాజ్యాల సార్వభౌమాధిపత్యానికి ఏమిలోటురాజాలదన్నాడు. "భద్రతాసంఘము పెట్టిన గడువులోపల యుద్ధము పూర్తి కావాలి" అని గోల్డుబర్గు తీర్మానాన్ని గురించి ప్రసంగిస్తూ వ్యాఖ్యానించాడు. తీర్మానము కాలా సమదృష్టితో తయారు చేయబడిందని కూడా గోల్డుబర్గు అన్నాడు. ఈ తీర్మానము తయారై ఆమోదింపబడిన స్ఫూర్తిని అవగాహన చేసుకొని తీర్మానాన్ని పాటించి నడవడము ఇక ఆదేశాలమీద ఉన్న బాధ్యతఅని గోల్డుబర్గు అన్నాడు.

తమ వివాదాల్ని పరిష్కరించుకోడానికి శాంతియుత విధానాల్ని అనుసరిస్తూ శాంతికి పాటుపడడం ఏ దేశానికీ మనస్తాపం కలిగించదు. ఏ దేశ ప్రజలకూ కష్టంకలిగించే విషయం కాదు అని అమెరికాప్రతినిధి వాక్రృచ్చాడు.

జోర్డాను జోస్యం

తీర్మానంలో పూర్వాపర సంబంధం హేతుబద్ధత లేదని జోర్డాన్ ప్రతినిధి డా॥ వలీద్ సాది అత్యంతరంగా చెప్పాడు కాశ్మీర్‌లో బ్లైబిసైట్‌కు సంబంధించిన సమితి పూర్వ తీర్మానాలను పేర్కొనకుండా భద్రతాసంఘం చేసే ప్రియత్నాలు ఫలించవని జోర్డాన్ ప్రతినిధి జోస్యం చెప్పాడు.

ఫ్రెంచి ప్రతినిధి అభిప్రాయం

తీర్మానంలో రెండు ముఖ్యాంశాలున్నాయని ఫ్రెంచి ప్రతినిధి రోజర్ సీడాక్స్ అన్నాడు. యుద్ధవిరమణను కోరడం ఒకటి, వివాదానికి మూలమయిన రాజకీయ సమస్యపట్ల భద్రతా సంఘం శ్రద్ధ రేకెత్తాడి అన్నాడు. రెండుకీ ఫ్రాన్స్ సమానవిలువనిస్తూ ఒకదానికొకటి సంబంధం కలవని భావిస్తున్నదన్నాడు కూడా. యుద్ధ విరమణ జరిగిన వెంటనే రాజకీయ పరిష్కారానికి పూనుకోడం అత్యవసరమని సీడాక్స్ పేర్కొన్నాడు.

చర్చ సందర్భంగా పాక్ ప్రతినిధి జాఫర్ మలేషియా ప్రతినిధి శ్రీరాధాకృష్ణమణి ప్రసంగాన్ని విమర్శించాడు. ఆతని ప్రకటన పాకిస్తాన్ అస్తిత్వాన్నే ప్రశ్నార్థకం చేసేదిగా ఉందన్నాడు. భద్రతా సంఘతీర్మానాల్ని పాటించని దేశం పూర్తిపెట్టబడుతుందన్నట్లు శ్రీ రమణి మాట్లాడాడని జాఫర్ అన్నాడు.

మలేషియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణ రమణి, జాఫర్ ఆరోపణలను నిరాకరిస్తూ పాత అనుభవాలదృష్ట్యా భద్రతా సంఘం ముందుకు ఆలోచించాలేగాని పాతవాటిని ప్రత్యక్షకు లాభం ఉండదని కాని పేర్కొన్నానన్నాడు. ప్రస్తుత తీర్మానం మునుపటి తీర్మానాలకన్న పక్షపాతంగా వ్రాయబడిందని కొన్నికొన్ని పేరాలపై వేర్వేరుగా ఓటింగ్ తీసుకుంటే బాగుంటుందని అందుకు పెద్దాండ్ప ఒప్పుకోలేదని శ్రీ రమణి అన్నాడు.

బ్రిటన్ పాక్షికప్రవర్తనకు నిరసన

న్యూఢిల్లీ, సెప్టెం 20

ఇండియా-పాకిస్తాన్ పోరాటం వల్ల కామన్‌వెల్తు దేశాలు అనుసరిస్తున్న వైఖరిపై వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేయబడింది.

కామన్‌వెల్తు దేశాలు ఈ వివాదంలో పాక్షికంగా వ్యవహరిస్తున్నామని ముఖ్యంగా బ్రిటన్ గుడ్డిగా పాకిస్తాన్ దురాక్రమణలను బలపరుస్తున్నదని ఈ ప్రవర్తన వల్ల భారత దేశం కామన్‌వెల్తు సంబంధాలు తెరిపోగల స్థితి ఏర్పడగలదని ఈ సమావేశం ఒక తీర్మానం ద్వారా తెలిపింది.

×

కల్పసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

20-9-1965

తెల్లజొన్నలు	75-00 80-00
పచ్చజొన్నలు	64-00 66-00
వరుపు	105-00 131-00
పెద్దకందులు	90-00 91-00
ఎర్రకందులుచిన్నవి	79-00 80-00
పెసర్లు	66-00 72-00
పెసర్లు పెద్దవి	75-50 77-00
కొత్త మినుములు	64-00 65-75
పాత మినుములు	62-00 63-00
శనగలు	125-00 135-00
ఉలవలు	66-00 68-00
నెల్లం	35-00 55-00
సజ్జలు	70-00 74-00
తయిదలు	52-00 55-00
మక్కజొన్నలు	50-00
మిర్చి	150-00 210-00
చింతపండు	170-00 230-00
ఉల్లిగడ్డ	16-00 25-50
గోధుమలు	120-00 130-00
ఎర్రగోధుమలు	105-00 109-00
మక్కగోధుమలు	110-00 117-00
కుసుమలు	82-00 85-00
తెల్లనువ్వులు	150-00 180-00
ఇలాతిపచిన్నది	131-00 134-00
.. .. పెద్దది	162-00 165-00

నేడే చూడండి:

భరణీస్: **చండీరాణి** తెలుగు

నా: భానుమతి, ఎన్. టి. రామారావు, రేలంగి, కీలర్ వాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు.

బసంత్ టాకీస్-హైదరాబాద్

ఆటల వేళలగమనించండి

ప్రతి రోజు 3 ఆటలు

మ్యాట్నీ 2-45, సా॥ ఆట 5-45, రా॥ ఆట 8-30

కాంప్లిమెంటరీలు రెద్దు —ఉదయశ్రీ రిలీజ్

తప్పకచూడండి!

మనుషులు మమతలు

[దీపక్] హైదరాబాద్. [నటరాజ్]